The First Telugu Bi-weekly in Andhra Desa. Theonly Telugu Newspaper for H. E. H. The Nizam'sDominions.

గోలకొండ పత్రిక

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

నం॥చందారూ ౬-౦-౦	GOLKONDA PATRIKA	ప్రాతపత్రికకు
అర్థ ,, ,, ౩-౦-౦	HYDERABAD, Dn. THURSDAY 31-5-1934	వెల ప్రత్యేకము.
విడి ప్రతిక ౦-౧-౦	107459	

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ నిజవైశాఖ బ॥ 3 గురువారము ౨౬-౨-౪౩ఫ. { సంచిక ౭

ఏజంటులు కావలెను— మెసర్సు. యం. జి. సుబ్బారావు అండుసన్సు

జాబులు

ముల్కీ నిరుద్యోగుల దుస్థితి

మ. రా. రా. శ్రీ గోల్కొండ పత్రికా సంపాదకులకు:—

అయ్యా,

భారత దేశమునందున్న రాష్ట్రములన్నిటిలోను ఘనత వహించిన నిజాము ప్రభువుగారి రాష్ట్రము గొప్పది; విస్తీర్ణములో గ్రేట్ బ్రిటను, ఐర్లాండు, స్కాట్లాండ్ దేశములకు సమానము. మన రాష్ట్రములో అన్ని శాఖలు మన ప్రభువుగారి ఉదారత్వముచేతను, విశాలహృదయము వలనను అభివృద్ధి గాంచినవి. పూర్వమువలెగాక, ప్రజలు చాలవరకు విద్యావంతులై, ప్రభుత్వ పరిపాలనములో ఉన్నతస్థానముల నాక్రమించి, భక్తిశ్రద్ధలతో వారివారి పనుల నెరవేర్చుచున్నారు. అన్ని విషయములలో అభివృద్ధి గాంచిరని యితరులకు తెలియపర్చుటకు మన రాష్ట్రీయులకు యెంతయు సంతసమునందక తప్పదు.

ఘనత వహించిన మన నిజాం ప్రభువుగారి రాష్ట్రము పెరుగుచుండుటచేతను, అనేకశాఖలు ఏర్పడుచుండుటచేతను, యెన్నియో యుద్యోగములకు అవకాశము కల్గుచున్నది. నిజాము రాష్ట్రీయులకు న్యాయముగా మాచిన యుద్యోగముల కొరత ఏ మాత్రము యుండనే గూడదు. కాని రాష్ట్రీయులుగాక యితరదేశస్థులనేకులు నిజాము గవర్నమెంటు డిపార్టుమెంటులలో ఉద్యోగములబడసి యున్నారు. వీరు యేవిధముగానైనను సర్టిఫికేటులను బొంది „ముల్కీ" అనుకొనుచున్నారు. బంధువర్గము నిజాము రాష్ట్రమున యున్నంతమాత్రాన రాష్ట్రీయులగుదురా! సాధారణముగా జరుగునదేమనగా, స్వతః ముల్కీలైనటువంటివారు గొప్ప యుద్యోగములలో యుండుటవల్ల, వారి బంధువులైన యితరదేశస్థులను తమవారేననియు, తమ పోషణలోనే యుండిరనియు, కొన్ని సందర్భములలో యితర ప్రాంత్యములలో విద్యగరపుకొనవలసి వచ్చెననియు చెప్పి ముల్కీ సర్టిఫికేటులను వారికొరకు లభింపజేయుచున్నారు. ఈప్రకారముగా ముల్కీ సర్టిఫికేటులను పొందవలయుటకు సర్కారువారు, యెన్ని నిబంధనలు చేయుచున్నను, యుపాయములచేత, వారి నిబంధనల నోడించిపోయిన నేమి, యింకను నేటివరకు పరదేశస్థులు సర్టిఫికేటులను పొందుచునేయున్నారు.

ఈపరిస్థితులు యుండుటచే ఘనత వహించిన మన నిజాము ప్రభువుగారి అన్ని డిపార్టుమెంటులలో కానవచ్చుచున్నవి. [illegible] హైదరాబాద్ [illegible]లో ప్లీడర్ల సంఖ్య నిర్ణయింపబడి యున్నది. ఆసంఖ్యను మించినయెడల, యితర దరఖాస్తుదార్లకు సనదులివ్వబడవు. అందువలన ప్లీడరుగా పనిచేయుటకు సర్వసాధారణముగా సనదు ముల్కీలకు తప్ప తక్కినవారికి నొసంగబడదు. అయినను కొంతమంది ముల్కీలుకానివారికిగూడ సనదులొసగినట్లు కానవచ్చుచున్నది. ఇప్పటివరకు జరిగినవాటిని లెక్కించక పోయినను, యికముందు రాష్ట్రీయులని నిరూపించబడినవారికి తప్ప తక్కినవారికి ఉద్యోగముల నొసంగకుండుటవల్ల చాలవరకు మన రాష్ట్రమున, నిరుద్యోగ ప్రశ్న రూపుమాపవచ్చును. కేవలము రాష్ట్రీయులనే యోగ్యతపై యుద్యోగముల నొసంగవలెనన్న యభిప్రాయము యుండినదేమాత్రము లేదు. తక్కిన నైతికములను, తృప్తిపరిచినటువంటియు, ముల్కీలైనటువంటివారికి ఉద్యోగముల నొసంగిన బాగుగాయుండునని తాత్పర్యము. లేనిచో మన రాష్ట్రములో పుట్టి, పెరిగి, విద్యనభ్యసించినవారు, స్వదేశమును వదలి పరస్థలములకు వెళ్లి జీవనోపాయము చేయవలసివచ్చును. మన రాష్ట్రీయులకు తమ రాష్ట్రమునందే జీవనోపాధి కల్గుటకు అవకాశము కానిపుడు, పరస్థలములలో యేమాత్రము లభించదని నొక్కి వక్కాణించుటలో యతిశయోక్తి లేదు.

మద్రాసు రాజధానిలో, యితర రాష్ట్రీయులు గవర్నమెంటు ఉద్యోగముల కోరినయెడల, వారు యిండియా గవర్నమెంటువారి అనుమతి పొందవలెను. నూతన చట్టముల ప్రకారము, ఆరాజధానిలోచేరిన జిల్లాబోర్డులలోను, మ్యునిసిపాలిటీలలోను యితరదేశస్థులకు ఉద్యోగములు దొరకుట చాలాదుర్లభము. అట్లుకారముగానే మైసూర్, ట్రావన్కూర్, బరోడా, ఇండోరులలోను ఉద్యోగముల నొసగుచున్నారు. ప్రతిరాష్ట్రమువారు తమ రాష్ట్రీయులకే ఉద్యోగము లనిచ్చుచుండగా నిజాము గవర్నమెంటువారుకూడా ఆదేశములని, అనేకరెట్లధికముగా, అవలంబించిన బాగుగయుండును. ఇప్పటికిని అపద్ధతిని అవలంబించినను కూడా పరదేశస్థులు చేరుతూయున్నారు. గనుక న్యాయముగా దరఖాస్తుదార్ల „ముల్కీ" లౌకాదాయను ప్రశ్న బాగుగా విచారణచేసి తృప్తిపడినప్పుడు ఉద్యోగముల నొసంగిన మంచిది.

పైచెప్పబడిన రీతిని నిర్ణీతపరుపబడిన ముల్కీలకు గవర్నమెంటు డిపార్టుమెంటులలో ఉద్యోగముల నిచ్చినయెడ దేశస్థులు పరస్థలములకుపోవు నవసరము ఉండదు. ఈ రీతి నేటిలు మాపుటకు వారికి అవకాశము యిక్కడనే యుండును. లేనిచో మన రాష్ట్రీయులు పరదేశములకు వెళ్లవలసినవారగుదురు. ఆ అధికారులు ఈవిషయముపై తగుయేర్పాట్లు చేయుదురని ప్రార్థన.

ఇట్లు [illegible]. [illegible]

గస్తీ నిషాన్ ౫౩

మ. రా. రా. శ్రీ. గోలకొండ పత్రికాధిపతిగారికి.

అయ్యా,

గోలకొండపత్రిక 3 సంచికలో గస్తీనిషాన్ 53 ను గురించి ప్రకటించిన [illegible] తెలియచేసిన అభిప్రాయము చాలా ఆశ్చర్యకరముగానున్నది. ఈగస్తీ ప్రాణరక్షణయట. ప్రతివ్యక్తియు యేదోయొక మతనాయకత్వముతో తనకార్యము కొనసాగునట్లు చేయుటకై ప్రాణముల సహితము గోలుపోవుచున్నాడట. వీనిని నివారించుటకు గస్తీయెంతయో లాభదాయకమట. శెట్టిగారి వ్యక్తిపరమైన అభిప్రాయమును నిజాం రాష్ట్రీయులు యెవరు ఒప్పుకొనజాలరు. నెం 53 గస్తీని రద్దుపర్చవలెనని యెవరూ ఆలోచించలేదు అనుచున్నారట. శెట్టిగారిమాత్రము ఆలోచించలేదేమో నిజామాంధ్ర ప్రథమ ద్వితీయ మహాసభలు ఆగస్తీని రద్దుపర్చవలెనని తీర్మానములను ఆమోదించినారు. మరియు గతసంవత్సరమున రెడ్డికాన్ఫరెన్సు [illegible] నెం 53 గస్తీని రద్దుపర్చవలెనని తెల్పిన [illegible] వారు ఆలోచించలేదో తెలియదా! ఈగస్తీ కొందరవసరమని కొందరనవసరమని వ్యక్తి అభిప్రాయములు బయలుదేరినవి. నిజముగా యీగస్తీమూలమున న్యాయమైన ప్రసూతి సంఘ సంస్కరణోపయోగమైన సభలు ఆగిపోవుచున్నవి. మున్ముందుకు యీగస్తీ ప్రజాభివృద్ధికి యెంతయో ఆటంకముగా నున్నది. ప్రజలలో సత్యమార్గము యేర్పడుటకు దయామయులగు మన ప్రభుత్వమువారు యీగస్తీని రద్దుపర్చుదురు గాక.

బాబా వెంకటకోటయ్య.

రెడ్డిహాస్టల్ వార్షికోత్సవము

రెడ్డిహాస్టల్ వార్షికోత్సవము ప్రతిసంవత్సరము తీరు నెలలో జరుగునట్లు ఏర్పాటు అయ్యియున్నది. కాని రెండు సంవత్సరములనుండి జరుగుటలేదు. కారణమేమో తెలియదు. తీరుమాసము సగమైపోయినది. యీ తీరుమాసాంతములోపలనయిన ప్రోత్సాహకులు [illegible] వార్షికోత్సవము చేసిన రెడ్లందరికి ఉత్సాహముగానుండును. కావున రెడ్డిజనసంఘమువారు శ్రద్ధవహించి కొంబర్లను పిలిపించి [illegible] వార్షికోత్సవము జరిపింతురని ప్రార్థన.

ఇట్లు- ఒక రెడ్డి
హితైషి.

జాగీరు రైతులు: భూమిశిస్తు

గోల్కొండ పత్రికా సంపాదకులకు:—

అయ్యా!

నిజాం రాష్ట్రమునందు సుమారు నాల్గవభాగ ప్రదేశము జాగీరు సంస్థానముల ఇలాకాకు సంబంధించినదై యున్నది. ఈప్రదేశపు రైతులకు ఖాల్సా రైతులకుగల సౌకర్యములన్నియు లేకపోవుటచే వారు కొన్నికొన్ని సమయములందు కష్టనష్టములకు పాలుగావలసియుండును. అట్టి సమయమునందు వీరు నిజాం రాష్ట్రమునకు సార్వభౌమత్వము వహించియున్న శ్రీ నిజాం ప్రభువుగారికిని, వారిపక్షమున పరిపాలనా భారము వహించియున్న యున్నత ప్రభుత్వాధికారులకును తమ అసౌకర్యములను తెలుపుకొనుచుండుట గలదు. కాని వీరు ముఖ్యవిషయములందు తప్పతక్కిన సమయములందు శ్రద్ధము కల్పించుకొనక మౌనభావమును వహించుచున్నటుల అనుభవము తెలుపుచున్నది.

సుమారు మూడు సంవత్సరములనుండియు సమస్త ప్రపంచమును ఆర్థికమాంద్యము ఆవరించబడి తత్ప్రదేశముల ప్రభుత్వములకును ప్రజలకును ఆందోళనము కలుగజేయుచున్నది. ఈ ఆర్థికమాంద్యమునకు మన నిజాం రాష్ట్రముకూడ గురికావలసి వచ్చెను. పంటలధరలు పడిపోవుటచే అధికముగనున్న భారమును ప్రజలు వహించలేక క్రుంగిపోవుచుండిరి. ముఖ్యముగా వ్యవసాయకులకే విషయము సంతాపదాయకమయ్యెను. అదివరకే ఋణభారముచే క్రుంగి కృశించుచున్న కృషికులకు సాహుకారులు పూర్వమువలె ఋణములొసగక పోవుటచే వారు మరింతకష్టములకులోను గావలసివచ్చెను. సాహుకారులు ఋణము లనివ్వకపోవుటకు కారణము వారిదివరకు పెట్టుబడిపెట్టిన ద్రవ్యము తిరిగివచ్చునను ఆశ లేకపోవుటయేయని పలువురు తలంచిన విషయమే. అట్టిచో దేశపరిస్థితుల ననుసరించి [illegible] మును రూపుమాపుటకు ఖాల్సా ప్రాంతములో ప్రభుత్వమువారు కడంగియున్నారు.

[illegible] అందుకే మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు ౧౩౪౦ ఫ. లో రైతుల సహాయార్థము భూమిశిస్తునందు కొంతమొత్తము తగ్గించి [illegible] కాజనా పసులాత్ ఫర్మానము ప్రకటించిరి. [illegible] నేటివరకును [illegible] భూమిశిస్తును తగ్గించి, లేక బకాయిలందున్నా జరుగుచుండెను. ఈసౌకర్యములవలన ప్రభుత్వమువారి రక్షణ ఖాల్సా రైతులకు చేకూరుచున్నవి. [illegible] వారికెంతో సంతసము లాభదాయకమయ్యెను.

నిజాం రాష్ట్రముయొక్క ఖాల్సా ప్రదేశ పరిస్థితులిట్లుండగా జాగీరు సంస్థానముల ప్రదేశములు వేరుగ భిన్నముగా నుండి యుండెనా లేదా! జాగీరు రైతులకు తమ పొరుగు రైతులకు లభించిన సౌకర్యములు మాత్రము దొరకజాలక పోయెను. సాహుకారి పన్నుల భారముకూడ వర్ధిల్లుచుండెను. అందుచేతనే మూడుసంవత్సరముల నుండియు అనేక పర్యాయములు తమ జాగీర్దారులకు విన్నపముల నర్పించుకొనిరి. అటులనే రాజ్యపు భూమ్యాదాయ శాఖవారికి తమ కష్టములను [illegible] కార్యదర్శులకును, మంత్రులకును విజ్ఞాపనముల నంపుకొనిరి. ఫలితము గానక స్వయముగా వందలకొలది, వేలకొలది సంఖ్యాకులుగా నగరమునకు వచ్చి విన్నపముల నర్పించుకొనిరి. వారును మనస్పూర్తిగా భావము కొసగుటయేకాని ఫలితము మాత్రము గానరాకపోయెను. ఇట్టి మూడుసంవత్సరముల కాలమును జాగీరు రైతులు విశేషశ్రమలకు లోనై పరితపించుచుండిరి.

సుమారు సంవత్సరములలో రైతుల స్థితి హీనాతిహీనమగుచుండుటచే రైతులు పన్నులు చెల్లింపజాలని స్థితికి లోనికివచ్చిరి. కృషికులలో చాలవరకు తమవృత్తిని వీడి కూలినాలిచేసికొని జీవింపవలసిన యావశ్యకత గలిగెను. కొన్నికొన్ని ప్రదేశములందు వ్యవసాయమును తమకు ప్రాణప్రదమును, జీవనాధారమునగు భూములను రాజీనామా నొసగిరని పత్రికాపాఠకులకు పరిచితమై యుండును.

ఈకారణముల నన్నిటిని పరిశీలించినపిదప జాగీర్దారుల సంఘమువారు సమావేశమై ఆయా ప్రదేశముల స్థితిగతుల ననుసరించి జాగీరు రైతులపైగల పన్నుల భారమును కొంత తగ్గింపవలయునను తీర్మానము నంగీకరించిరి. కాని దీనివలన రైతులకు తగినంతలాభము కలుగజాలక పోయెను. అందువలన పరిపాలనాస్థానమును గాపాడు యావశ్యకత కలుగుటచే ఆయా తీరులనే భూమ్యాదాయ శాఖవారు ప్రధాన మంత్రిగారి ఆజ్ఞానుసారము జిల్లా అవ్వలుతాలుక్దారులకు యొక ఆజ్ఞాపత్రిక నంపిరి. ఇందు [illegible] జాగీరులందు భూమిశిస్తు [illegible] జాగీర్దారు ఖాల్సా ప్రభుత్వమువారు [illegible] వారిచే భూమిశిస్తును వసూలు చేయించుకొను విధానము [illegible] జాగీరు రైతులనుండి భూమిశిస్తును వసూలుచేసి యొసగునప్పుడు జాగీరునందు ప్రభుత్వమువారు [illegible] తగ్గించినట్లు తగ్గించి వసూలుచేసి యొసగుటకు జాగీర్దారులంగీకరించినచోగాని వసూలుచేసి యొసగగూడదని [illegible] జాగీర్దారులనుండి తమ రైతులకు ఖాల్సా రైతులకువలెనే సహాయముచేయుట యావశ్యకమైయున్నదని యిందువలన తేలుచున్నది. కాని నేటివరకును జాగీర్దారులు యిట్టి విధానము నవలంబింపకుండుటచేత, యవలంబించిన వారైనను తమతమ యిష్టానుసారము నడచినవారగుటచేతను, నిర్బంధముగా నట్టి యాజ్ఞనొసగవలసిన యావశ్యకత కలిగెను. కాని యిప్పుడైనను తప్పక రైతులకు సౌకర్యము కలిగింపవలయునని జాగీర్దారులకు నిర్బంధము లేకుండుటచే దీని నమలులోనికి తెచ్చెదరో లేదోయను సందేహము కలుగుచున్నది. బహుశా ఇ విషయము తటస్థించకుండుటకే కాబోలు యీయాజ్ఞయందే యిట్లు వ్రాయబడియున్నది.

„జాగీర్దారులు శ్రీనిజాం ప్రభువుగారివిషయమునందు వేరొక యాజ్ఞను యొసగునట్టి యావశ్యకతను కలుగజేయకుందురుగాక"

నేటికైనను జాగీరు రైతుల కష్టనష్టములను తగ్గించుటకు ప్రభుత్వమువారు ప్రయత్నము సల్పుట వారి యదృష్టమేనని చెప్పవచ్చును. ఈయాజ్ఞవలన ఖాల్సారైతులకువలెనే వీరికి గూడ భూమిశిస్తునందు తగ్గింపు గావింపబడునని విశ్వసింపవచ్చును. వినను జాగీరుప్రజలు తమ యజమానియగు జాగీర్దారునకు యీ విషయమును తెలుపుచు తమ పైకరుణ జూపునటుల విజ్ఞాపనలను పంపుకొనుట యావశ్యకమై యుండును.

జాగీరువాసి

మన ఎన్. ఎస్. ఆర్

[illegible] ప్రపంచములో [illegible] సైకిల్ మీద పోవువాడును, సైకిల్ మీద పోవువారికంటె మోటారు సైకిల్ [illegible] మోటారు [illegible] మోటారుమీద పోవువాడు [illegible] (Speed) [illegible]

ఎన్. ఎస్. రైల్వే [illegible] రైల్వేటైములలో [illegible]

—సెప్టెంబరు 1935.

రైలులు

	Ko. ని.	Ko. ని.
సికింద్రాబాదు విడుదల	80—15	9—15
బెజవాడ చేరుడల	8—60	

ప్యాసింజరు

సికింద్రాబాదు విడుదల	8—45	8—37
బెజవాడ చేరుడల	17—18	

—జూ 1934—

ప్యాసింజరు

	Ko. ని.	Ko. ని.
సికింద్రాబాదు విడుదల	14—0	9—0
బెజవాడ చేరుడల	26—0	

ప్యాసింజరు

సికింద్రాబాదు విడుదల	19 15	9—57
కాజీపేట చేరుడల	28—12	
కాజీపేటలో వేచియుండవలసిన సమయము		9—48
కాజీపేట విడుదల	28—0	8—15
డోర్నకల్లు చేరుడల	8—15	
డోర్నకల్లులో వేచియుండవలసిన సమయము		5—30
డోర్నకల్లు విడుదల	6—5	9—55
బెజవాడ చేరుడల	10—0	
మొత్తము		14—48

ఎక్స్‌ప్రెస్సులో పోవువారికి

	Ko. ని.	
సికింద్రాబాదు విడుదల	19—15	9—57
కాజీపేట చేరుడల	22—12	
కాజీపేటలో వేచియుండవలసిన సమయము		5—20.
కాజీపేట విడుదల	6—31	4—5
బెజవాడ చేరుడల	7—38	
మొత్తము		19—28

[illegible] పదిసంవత్సరములక్రింద [illegible] సికింద్రాబాదునుండి బెజవాడకు [illegible] ఎక్స్‌ప్రెస్సులో [illegible] సికింద్రాబాదునుండి బెజవాడ [illegible] ప్యాసింజరులో [illegible] బెజవాడకు చేరుచున్నారు.

సాధారణముగా ప్రజలు [illegible] ప్రయాణము [illegible]

[illegible]

మన ప్రయాణీకుడు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీ బోర్డు మెంబర్లు:—

(1) దివాన్‌బహద్దుర్ ఎస్. అరవముదయ్యంగారు (ఛైర్‌మన్)
(2) ధర్మవీర్ వామన్నాయక్ గారు
(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు.
(4) దిన. డి. ఇటాలియాగారు
(5) సేఠ్. బలదేవదాస్‌గారు

డిపాజిట్లమీద వడ్డీరేట్ల వివరము:—

కరెంటు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	నూటికి	రూ. 3½
హోంసేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	,,	,, 3
కరెంటు క్రెడిటు ఎకౌంట్లు	,,	,, 2
హోంక్రెడిటు ఎకౌంట్లు	,,	,, 2
ఫిక్సెడ్ డిపాజిట్లు ౬ మాసములకు	,,	,, 3
౯ మాసములకు	,,	,, 3½
౩ మాసములకు	,,	,, 3½
౧౨ మాసములకు	,,	,, 3½

కావులమున్యారాత్త
(ఏజంటు)

వచ్చినవి వచ్చినవి. — ఏమిటి?
పెండ్లిండ్లు రోజులు! అయితే ఏమి!
బట్టలు కావలదా! ఎక్కడ దొరకును!
కారచోయి [illegible] చీట్ల వగైరా అన్ని కొత్తరకములు దొరకును!
ఎక్కడంటే!

ఆర్. ఆర్. గోవాల, బట్టలవర్తకుడు
[illegible] హైదరాబాదు - దక్కను.

జిల్లా వార్తలు

సింగరేణి గ్రామము పరశురామ ప్రీతి యగుట

(ఒక విలేఖరి)

కాలేపల్లి స్టేషన్ ౨౩—౫—౧౯౩౮

తేది ౨౫—౫—౩౮ నాడు ఒక చిన్న పొలగుడిశె అంటుకొని గ్రామమంతయు ౧౦౦ సైగా ఇండ్లు అగ్నిహోత్రుడు భస్మీభూతము గావించెను. రాత్రికాలమందున సాయంత్రము ౬ ఘంటలకయినందున ప్రాణనష్టములు యేమియు జరిగియుండలేదు కాని ఒకరి యావత్తు వస్తువులు ఒంటిపైనున్న బట్టలు తప్ప అన్నియు కాలిపోయెను. నష్టము సుమారు ఒక లక్షకు పైగా అంచనా వేయబడినది. ఇందులో ముఖ్యముగా, యువజన సంఘ ప్రధాన కార్యదర్శియగు మ. రా. శ్రీ హీరాలాలుగారికి సుమారు ౨౦ వేల రూప్యముల నష్టము వచ్చె. యీసంఘ సభ్యులు కే. వి. రాఘవరావుగారికి ౫౦ పుట్ల ధాన్యం నష్టమున్నట్లు తెలిసెను. కాని యీకొల్ల వరిధాన్యము యువజన సంఘం మందిరము మాత్రము కాలి పోక యుండెను. ఇది భగవచ్చిత్రమేయని నాయభిప్రాయము.

లేక ఉన్నయున్న క్రొత్త ఇండ్లుమాత్రము ౫౦ సైగా మిగిలినవి. గ్రామము యెట్లు పునర్నిర్మాణము కాగలదో తెలియదు. అదియేమి కారణమో కాని దొంగలు లేకుండిరి... అతి శీఘ్రముగా రగులుకొనుచు కాలుచుండెను... వారి అవస్థ చూచినచో హృదయము ద్రవించును. కాని ధర్మాత్ములైన మ. రా. యోగ్యరావు గారు వారందరికి ఒక దినము భోజనము యిచ్చిరి... ఆ సమయమున భగవంతుడు ఆయురారోగ్యములనొసగి కాపాడుగాక.

ఇక యువకులు ప్రాణములకు తెగించి మంటలార్పుటకు ప్రయత్నములు సల్పిరి, కాని గాలి యధికముగా నుండుటచే ఒక గంటలో గ్రామమంతయు భస్మీభూతము అయిపోయెను. అప్పుడు నిప్పు ఆరిపోయినది చూచి ఇంటింటికి తిరిగి ఇండ్లను ఖాళీచేయించుటకు సహాయపడిరి.

ఇక్కడ గ్రామము సింగరేణి. కాలరీసులకు సుప్రసిద్ధ బాలభటసంఘము పక్షమున యాత్రాసాంత్వ పరిచారకులు మ. రా. నారాయణరావుగారు వెళ్లిరి. ప్రథమముననే ఆస్పత్రి ప్రజాభిమానులు మ. రా. శ్రీ బాపలాల్, దగాడు హీరాలాల్ గారు శ్రీ భాగీరథుగారు, చంద్రభానుసింగుగారు చందాలు వసూలుచేసి బాధితులకు సుమారు ఆయిదువేల రూప్యములు సహాయము చేసిరి. వారు యిప్పటివరకు ప్రతిరోజు సాయంత్రము పిల్లలకు పెద్దలకు భోజనము పంచుచుండిరి. సుమారు ఆయిన బహుళ ఖర్చు అగుచుండెను; ఈవిధముగా గ్రామము పై చూపిన యీవిధమునకు వారికి భగవంతుడు ఆయురారోగ్యములనొసగి చిరాయువులుగా నుండుగాక!

వారి అదృష్టమేమో తెలియదు కాని జిల్లా అధికారులగు మ. రా. రాజధరంకరణ్ బహద్దరు అవ్వల్ తాలూకాదారుగారు కాటుకూరుగను ఆ సమయమందున్నట్టు వినిన తోడనే తాలూకా తహశీల్దారు మేజరు సాహేబు మోటారుపై వచ్చి గ్రామమును చూచి యెల్లరిని ఓదార్చిరి. పునర్నిర్మాణము వరకు ... సహాయము అందించెదమని చెప్పిరి. ఇక ఇండ్లుమాత్రము ప్రభుత్వము వేయవలెనని చెప్పిరి.

ఎవరికైనను తెలియదు... గుడిసెకు అంటుకొని తిరిగి మోసమునకు తావుయిచ్చినదిగా యుండును. కాని పోలీసు వారు విచారణ జరుగుచున్నది. కొందరు జనులు చాలా నష్టపడిరి ... అధికారులు ... సహాయముచేయవలెనని ప్రార్థించుచున్నాను.

భువనగిరి వార్తలు

అవ్వల్ తాలూకాదారు సాహెబుగారు

భువనగిరి, ౨౩—౫—౩౮:—

ఈమధ్యన భువనగిరికి అవ్వల్ తాలూకాదార్ సాహెబుగారు వచ్చి పరిశోధనలు మొదలుపెట్టిరి. ఈసందర్భమున తహసీలు కచేరీలో పెద్దపెద్ద కార్యముల పరిశీలన చేసిరి. కారణమేమనగా ఎక్కడ పని సరిగా జరుగనిచో వెంటనే తాఖీదు ఇచ్చి పనులు చేయించుచున్నారు. దీనిచే సర్కారు పనులు సక్రమముగా జరుగుచుండెనట. ఈ కారణమువలన జాగ్రత్తగా విధించబడెనని తెలియుచున్నది.

భాగ్యనరసింహంగారికి సత్కారము

కీరపండితులు సాహసాచార్యులగు భక్త నరసింహంగారు ఇక్కడికి వచ్చిరి... మిక్కిలి ఉత్సాహముతో బాజాబజంత్రీల యుక్తముగా వెళ్ళి యెదుర్కొని తెచ్చిరి. ఇందుకు అవ్వల్ తాలూకాదారు సాహెబుగారి ప్రోత్సాహము ... ఇంకను ముఖ్యముగా ... ప్రశంసనీయము.

యాదగిరిగుట్టవిషయమై మహాజర్

ఇద్దరు ముగ్గురు మహమ్మదీయ సోదరులు ఒక హిందూ సోదరుడు ఒక పెద్దమహాజర్ నాము తీసుకొని వారంతోజుల క్రింద బజారులో తిరుగుచు "యాదగిరిగుట్టను ఆర్యసమాజికులు తీసుకొనుచున్నారు. వారిచేతికి పోయినచో మతాలమానముగలవచ్చి గుడిలో జొరబడుదురు. కావున ఈ గుట్టను ఆర్యసమాజికులకు కానీయవలదని మహజర్ చేయుచున్నాము. దస్కత్ పెట్టండి" అని చెప్పి కనుపడినవారిచే చాల సంతకములు చేయించుకొనుచుండిరి. యథార్థములో మహాజర్ నాము ఉర్దూలోయుండెను. అందు వాక్యంతరాత్ముగారు గుట్టవిషయమై చాలా శ్రమపడి అభివృద్ధికి దెచ్చిరనియు వీరిపలనమూలకమే చాలసంతృప్తికలిగినదియు యేమేమో వ్రాసియుండెను. అది ఉర్దూభాషలోనుండుటచేతను అంతయు (అరబ్బీ అక్షరములు) అగుటచేతను యెవ్వరును చదువుకొనకయే వారలు చెప్పినమాటలనే విశ్వసించి సంతకములు చేసిరి. తర్వాత కొందరు తెలివిగలవారు దానిని చదివి చూచి దానిసారము తెలియపరచగా సంతకము చేసినవారు కాగూడదని మోసము చేసి సంతకముల తీసుకొనిరి గదాయని చాలపశ్చాత్తాపపడిరి. దీనికి వ్యతిరిక్తముగా మళ్లీ మహాజరు చేయుదమా యనికూడ తలంచిరి.

మొండి పక్కీరువాండ్లు

ఈనాలుగైదు రోజులనుండి కొందరు మొండిపక్కీరువాండ్లు మకాణదార్లను ఎక్కువగా పీడించుచున్నారు. వారు కోరినన్ని పైసలియ్యకున్న రక్తము కార్చునట్లు పొడిచుకొందురు. మకాణదార్లను నోటికివచ్చినట్లు తిట్టుదురు. వీరిని గ్రామమునుండి త్వరగా పంపివేయవలెనని ప్రజలు కోరుచున్నారు.

హత్యలు! హత్యలు!

కరీంనగరు: తేది ౨౪

కరీంనగరు జిల్లాలో చేరిన ...పటిపల్లి గ్రామమందు రాజమహమ్మదను నాతనిని చంద్రాసాహెబను నాతడు పరస్పర విరోధకారణమున రోకలితో బాదివేసెను. ఆందువలన రాజమహమ్మదు మృతిజెందెను. పోలీసువారీ విషయమున తగుచర్య తీసికొనుచున్నారు.

ఔరంగాబాదు: తేది ౨౩

ఔరంగాబాదునుండి హత్యజరిగిన విశేషములు తెలియవచ్చినవి. కొందరు చండాలుడు ఒకనిని ఔరంగాబాదు సమీపమున గ్రామమున కొన్నివేటులు నరికిన శవమును ఒక బావిలో పారవేసిరి. దానిపోయినవానిని గ్రామస్థులు తప్పించుకొని... పోలీసువారికి తెలియజేయబడెను. వారు తమ విచారణ సందర్భమున శవముయొక్క జాడ తీయగలిగిరి. సందు... ... హంతకులు పట్టుబడుటకు పోలీసువారు ... కృషిసల్పుచున్నారు.

ఖమ్మంమెట్టు తాలూకాయందు

అగ్ని ప్రమాదము

౫౦ వందల గృహములు కాలిపోయెను

రహమతుబాగ్ (ఖమ్మం) ప్రతినిధి యిట్లు వ్రాయుచున్నారు:—

తేది ౧౯ సోమవారము పగలు ౧ గంటలకు ఆకస్మికముగా అగ్ని ప్రజ్వరిల్లెను. ఒకగంట కాలమునందే సుమారు ౫౦౦ లకు పైగా గృహములు కాలిపోయెను. గ్రామములోని అధిక సంఖ్యాకులు ఇండ్లులేక అధికముగా బాధపడుచున్నారు. ఇండ్లులేనివారలై కుంపటిలో కూర్చుండి బట్టలు కట్టుకొనుటకు వస్త్రములులేవు. భోజనమునకు తహసీలుదారుసాహెబుగారు ప్రథమ సహాయము చేసియున్నారు. అగ్నివలన నష్టపడిన వారిని పూర్తిగా పోషించుట ... చాలా మంది కష్టపడుచున్నారు. నష్టమెంతయగునో తెలియదు.

౨౦ తేదీనాటి పగలు ౧౧ గంటలకు మహమ్మదీయుల శుక్రవారపు ప్రార్థనల సందర్భమున గుమిగూడియుండిరి. అప్పుడకస్మాత్తుగా మరల ఇండ్లుకాలుట ప్రారంభమయ్యెను. వెంటనే అందరును ప్రార్థనలు ముగించి సహాయార్థము పరుగెత్తిరి. ౧౫౦ ఇండ్లు కొంతకాలములో సుమారు కాలిపోయెను.——కొన్ని పశువులు కూడ అగ్నిప్రమాదమునకు లోనయ్యెనని దక్కన్ న్యూస్ సర్వీసు వార్త తెలుపుచున్నది.

సింగరేణి కాలియరీసులో బొగ్గుగనుల పనివాండ్ర సమ్మె

మే, ౨౪:—

సింగరేణి కాలియరీసు కంపెనీవారు ప్రస్తుత ఆర్థిక పరిస్థితి ననుసరించియును, బొగ్గువ్యాపార మాంద్యస్థితి ననుసరించియును బొగ్గు ధరలు తగ్గుటచేతను తగ్గించవలసి వచ్చినదని తెలియుచుండెను. కాని యిదివరకే చాలవరకు తగ్గించియున్నారనియు, ఇంకను తగ్గించినయెడల కూలివాండ్లు జీవించుటకు కష్టమనియు చెప్పుకొనుచున్నారు. ౨౧—౫—౩౮ రోజు ప్రథమ ౪ గంటలకు బొగ్గుగనుల పనివాండ్రు, కూలివాండ్రు, కంట్రాక్టరు అందరును సమ్మెకట్టి పనులుమాని వేసిరి. సమ్మెనాయకులైన కూలివాండ్రు ... హైదరాబాదు పోలీసులకు తెలుపబడెను. సుమారు ౨౦౦ పోలీసు రక్షకభటులు అధికారవర్గముతో వచ్చి దెబ్బలాటలు జరుగకుండ కాపాడుచున్నారు. సమ్మెదారులు వి. వి. గిరిగారికి తంతివార్తలమూలమున తెలియపరచినట్లు తెలియుచున్నది. సమ్మె యిప్పటివరకు శాంతముగ జరుగుచున్నది. యీసమ్మెనుగురించి మిస్టర్ వి. వి. రావు, రైల్వే లేబర్ యూనియన్ సెక్రెటరీ గారు సంధిప్రయత్నము చేయుచున్నట్లు తెలియుచున్నది. జిల్లాతాలూకాదారు రాజా ధర్మకరణ్ బహద్దరుగారును, సాయుధ పోలీసువారు మొదలగువారు శాంతిస్థాపనకొరకు అందుబాటులో నుండి యెచ్చరికచేయుచున్నారు. నిరోధించ శక్తిగలిగిన పోలీసు సెంట్రల్ గార్డుకూడా వచ్చినట్లు తెలియుచున్నది.

హైదరాబాదు (దక్కన్) మే ౨౪:—

గత సోమవారము సింగరేణి బొగ్గుగనులలో ౪౦౦౦ మంది పనివారు పనిమానుకొనినట్లు తెలియవచ్చెను. తరువాత వివరములు తెలియలేదు. ప్రభుత్వాధికారులు ఉద్రేకమునకు తావీయరు కలుగవచ్చునని స్పెషల్ పోలీసు దళమును పంపించిరని తెలియుచున్నది.

ఆంధ్ర

కోశనాటకం

కాలేజికరణ్ ... క్లబు ద్వితీయా ప్రదర్శనలో ఇక్కడికొచ్చిన ... యుండటం మనమాతృభాష తెలుగైనది యింటి తొలుత ... చింపివేయలనుకున్నారంతా. కొంతమంది తెలు గుండాన్ని కష్టమైనవాటితో తనకు నాటకాన్ని గురించి చాలా ప్రాస్త్ర్యం, సాధారణంగా ప్రతివారికీ ఇష్టపడ్డం, ఉత్సాహం ఆశాజనకంగా చేయాలనుకుంటారు. ఇంకనాటికి పూర్తిగా చెప్పటం వల్ల చక్కని నాటకాన్ని శ్రీయుత ఆనందరావు బి.ఏ. గారి వ్యాసం జరుగుతుండగా ఏం ఏ, బి. ఏ.లు కూడా కాలేజిగరల్‌ని తెలుసుకొన్నారని చెప్ప వచ్చుకదా. పూర్తి గావటానికి ఈనాటకంలో ఉన్నవాళ్లు సాంఘికమైన వారిలక్షణాన్ని గురించి చాలా రాగాలున్నాయని తెలిసింది. కొత్తగా చాలా సందర్భంమాత్రం ఏమీ లేకపోయినా, అయినా పరవాలేదు, ఎట్లున్నా వారి వారి పాటకొన్ని ఇక్కడివాళ్లు చెప్పాలి తెల్లావాళ్లతో పరిచయం.

కానపుడైతే హిందూ జాతిలో సమాజంలో చాలా మంది వాళ్ళ హితులు. చాలామంది వారిని, అదే ఒక సమాజాన్ని, అటువంటి సమాజంలోని నాటకాన్ని ప్రదర్శించారంటే, ఆనాటకంలో ఏదోగొప్ప ఉంటుందని, అర్థం చేసుకోవాలని పూర్తిగా సంగతులు, అంధ్రనాట్య ప్రపంచానికి ఈ నాటకాన్ని ప్రదర్శించి అనాదిన మార్గం చూపిన వాళ్ళను చేశారు. ఇంతవరకు ఇట్టి నిర్మాణ పద్ధతిలో నాటకాలు చూడ లేదు. ప్రదర్శనకు ప్రతిస్పందనలు వారిపై నుంచి గౌరవం ఎందరికో కలిగింది. అంతేకాదు కన్నడ కవులు కూడా చూసినప్పుడు. కాలేజిగరల్, మిస్ కుసుమ బి. ఏ. అనే దానివంటి చాలామంది Mechanical గా సాధారణంగా అందులో కాలేజీలో చదువుకున్నారని తెలుస్తుంది. హైదరాబాదువాళ్ళ మాత్రం చాలామంది కల్లితనముతో ఉన్నారు. తెలంగాణలోని నాటకం తెలిసిన తెలంగాణాలో ప్రతివారు "Hopeless, wretched empty vessels" అనిపించారు. కాని అనాదిగా పోరాడిన మహిళల అభ్యుదయం కోసం శ్రమపడుతూనే ఉన్నారు. నాటకం ఆయనవల్ల ప్రేక్షకులంతా ఆనందించారు. ఎక్కడినుంచి నిరాదరణ వచ్చినా దానిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. మరి ఇక్కడ ఆదంతా పోయి ఆనాటి రాత్రి మాత్రం పదునైన పండుగలాంటి తృప్తి కలిగింది.

పదవతరగతి హైదరాబాదు విశేషసందర్భంలో ప్రదర్శించారు. కేవలం రాజ్యాంగ సంగతం చాలిన్నాళ్ళు ఇక్కడివాళ్ళు. మాకోసం పరంపర మొదట కొందరు పెద్దలు ఉన్నారు. అలాంటి నాటకం కొన్ని చాలా చోట్ల సాధారణమైన నాటకాలంటే ఒక కొత్త తరంగానికి మార్గం చూపారు. స్త్రీలు Educated స్త్రీలు సాంఘికపరిస్థితులు తెలుసుకున్నారు. అటువంటివారిని ప్రోత్సహించడం మనవిధి. వినోదించాలి. ఈనాటకం చూసి ఆనందించినవారు "at Least let us enjoy the sight" అని అన్నారు. అదే అంతకు ముందు ఒకరికొకరు పరిచయం లేని ప్రారంభం అయ్యింది. మేము తెలుసు నాటకాల్లో వారి ఇదివరకెన్నడూ లేని, రంగుల చాలా, పేరుపొందిన, ఇదికొత్త నాటకం. తక్కినవారికి మనస్సుకి ప్రోత్సహించి వాటిలో మంచిదన్న కొన్ని. అక్కడిక్కడ కొంతలో పేజీలకు సమ్మతమైనదిలో కనుక్కున్నారు. కేవలం ఇంకా తెలియదు. సినీమాలకు కొంత ఇష్టపడ్డాము. కొంత పాటలకు కొంత ఆనందిస్తున్నాము. స్త్రీల ప్రాతినిధ్యం కూడా మార్పుకు దారితీస్తుంది. కొనసాగించారు. ఆ పుడు తాను ప్రేక్షకుల పదకొండు యింటికి, "జయజయ" అని అరిచారు. ఒకా ఆయన నిమిషాలు పాడి సంతృప్తి పడ్డారు. అర్థం చేసుకున్నవాళ్ళు అది గాడు మాటాడు. సాయంత్రమై నిన్న కోసం నిజంగానే గాదు. కథ పొట్ట. వర్ణనలు, కొంతమంది చిరునవ్వులు, సాయంకాలం, అది వెలుగులోకి మనిషి. పోషణ ఒకరు కన్నీళ్లు వద్దు అన్నారు. మరో ఆలోచనగా నిత్యం అదే పోలిక వంటివాటి ... తాదాత్మ్యం, అనుకున్నాను (చర్చించి) ...

మనుష్యులలో కొందరికి "ఎవరూ మీ ఆంగ్లేయ కవిత్వం చదవరు" అని చెప్పి చేయి పెట్టి ముద్దుపెట్టుకున్నారు. అదిచూసినంతలో పక్కవాడు Wonduer fl, love b isiness in Kitchen. Itis also bed room 'derhaps అని ఇంగ్లీషులో అనుకున్నారు. ప్రక్కనున్నవాళ్ళు ఎగాదిగా చూడ్డం ఆరంభించారు. అనేకులు అభిప్రాయం కలిగించిన పాత్రలు, ఇంకా చాలా యాక్టర్లు, ప్రతిభావంతులైన ప్రొడ్యూసర్లు కలిసి పనిచేశారు. అదిచూస్తే "హాస్, రీడామెట్లోపికర లా" అని కొట్టిపారేశారు. ఈయన్ని కనికరించి పాత్ర ధరించిన మిస్ రాజ్యం. ఆమె చూపినప్రతి "ఇదంతా ఎలా చేస్తుంది. అంటే అభినయంగా నటనా, ఈనాటకంలో కనకనాటకీయ హాలు. పద్యాలు" అని మనసుకు తప్పకుండా తెలుస్తుంది. దానికి జవాబు మాదాయి అతిథులంత Extraordinauy కాదు బహుశా అతిమామూలైనవారే Diecor అయ్యుంటారు. అను ప్రసిద్ధులైనవారిలో ఏదో ఒక పద్యం చెప్పుకుంటారు" అని చెప్పారు. అదినిజంతోనుకుంటా. ఆమె అభినయం Acting బాగా తెలుసు. ఒకపాటమాత్రం బాగా చెప్పింది. అ పాటే కథ, కాలంలో ప్రమాణంగా. ఒకసారి చూస్తేనే అందరి ఆకర్షించినవారు పంతులమ్మగార పాత్రలో ప్రకటిస్తుంది. నాటకం తిరిగి ఆ మెసంగీతాన్నిబట్టి పాత్రమేమీ కొత్తగా అంగీకరించే ఆ పాటలు, సంగీతం అంటేనే తెలుసు ఇంకేదైనా ఇంత ఇక్కడికొచ్చి కనిపించారు. క్రమంగా ఇంత తెలివిగా చెప్పే తీరు చూస్తే ఆనాటకంలో ఆ పాత్రకు ప్రాముఖ్యత అంతకంటే ఎక్కువ లేనందుకు అంతా ఆలోచిస్తూనే ఉంటారు.

మనోహరుడు నిజంగా మనోహరంగా కనిపించాడు. అతని అభినయం, పాటలు బహుశ అందరూ నాట్య కళను గురించి బాగా తెలుసుకున్నారని నిరూపించుకున్నారు ప్రేక్షకుల్లో. అతనొక్కడే అసమాజంలో ప్రాముఖ్యత ఉన్న పాత్రను తెలిసినంత అందుకనే ఆకాంక్ష పాత్రలైన చక్కగా చేసుకున్నాడు.

మిస్ కుసుమ కథానాయిక. ఆమె ప్రాముఖ్యత బాగా చాలా మరకు. గానం ఎక్కువ మనోహరంగా వున్నప్పటికి కొంచెం తక్కువగా ఉంటుంది. అభినయం గురించి చాలా శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఆధునిక సోదరీమణులతో కలిసి మెలిసి ప్రదర్శించే వారు చాలా తక్కువ. ఈమెయొక్క అభినయంవారికి homely గా ఉంటుంది. సమయానుకూలంగా సౌందర్యంలో బాగా తెలుసు. ఇటువంటిది ఈపనులలో ఎలా ఉండాలో తెలిసి ఉంది. కాలానుగుణంగా ఏకాంత అభినయం ఉండాలి. ఆ పెళ్ళికొడుకు వ్యక్తిత్వం ఒక బాబు పెద్దకొడుకు గా నవనాగరికత కి పాటు పడుతున్న మా సోదరీమణులలో కొందరిని విమర్శించిన పాత్ర మాటను ధరించింది. ఆదినాటకం సాధారణమే. నిజంగా ఇంతటి ప్రామాణికమైన నాటకం ఎలా నచ్చిందో ఒక్కొక్కటి. వంటింటి చిన్నచిన్న లోపాలు చాలా పుణ్యక్షేత్రాలకు బోధించిన అంధ్రవనితలందరూ సంఘంలో మార్పులు కోరుకుంటున్నారు. ఇదేమంత కష్టమైన పని కాదు. ఆ పాపాన్ని బాగా పరిష్కరించడానికి, పెళ్ళి కొరకు కాక, కళకోసం అభిమానం ఉంచి అటువంటి సమాజంలో చేరాలని మనము అనుకుందాం.

మూర్తి, రామ్ మొదలగువారూ కాలేజీగరల్ రంగములో కొత్త సమస్యలు, పాత్రలు, వాళ్ళ చేష్టలు, నటనము చూస్తే బి ఏ. చదివేవాళ్లంతా అనుకరిస్తూనే ఏం చేసింది. ఇంతకుముందు ఇంతవరకు చూడనటువంటి కొత్త రీతిలో ఉన్నవారి లాగుంటారు. వారిపనిలోనూ Personality కూడా ఆంతర్భావుండదు. అందువల్లనే మారదు. బి ఏ. చదువు వేవాళ్లను స్త్రీలయెడ ఎట్లాప్రవర్తించాలో బాగా తెలుసుకుంటారు.

మిస్ రంగనాయక్ అన్నయ్య (అన్నగారి తమ్ముడో; సరిగా తెలీదు. ఇంగ్లీషులో brother brother అంటే ఎవరో ఎట్లా తెలిసేది!) పాత్రను శ్రీయుత గానసామ్రాట్ గోపాలరావుగారు ధరించారు. వీరిగానం కరతాళధ్వనులు తప్ప మరేమీ తెలీదు. మనందరికంటే సంగీతాన్ని appreciate చేయలేరు. ఒకసారి ఈయన మహాత్ముడి గా, పండుగాదా. ఆ తర్వాత కోపాలతో underwa ...

rers స్పష్టంగా అడుగుతోంది. ఇంకొకసారి ఇంకో ఈమాటవల్ల మేము తెలివి లాగు, వస్త్రాలు, సినీమాలు, కలికి రాజ్య కుంకుమ పట్టు. తెలుసుకుంటుంది మనస్సులో మహా అనర్థంగా కారాలున్నది కలిగేది పచ్చ కోటులో దాగున్నాయి. మాయమైన ఆ పద్ధతి మనసుని మాత్రం చాలావరకు తక్కువైనది మాయాదారి కథ ఇక్కడ దేశంలో అంతటా ప్రాముఖ్యంగా పాటలు ప్రారంభించారు. ఏమిటేమిటి సంగీతమది. వాళ్ళ పద్దతి దాంతోనే చదువుకోండి. లాస్టు కొంచెంసేపు ఆ మహానుభావుడు ఆటలో ప్రతిభ కనబరిచారు. చేసే సాధనాలతో పనిచేసే మనుష్యులకి సమాజంలో వాళ్ళకి సమీపంలో బాగా తెలిసి పాఠం చెప్పారు. మధ్య interval లేనందువల్ల ప్రేక్షకులకు cold drinks సమాధానంగా తెప్పించినట్లు ఇంకా చాలాదీక్షగా చేశారు. అభినయం పూర్తిచేసుకొని మళ్ళీ మనసు తో వెళ్ళిపోవాలని once more అని అరవ వలసివచ్చింది. ఇక చూసేకొందరు ఇంకా ఉందనుకుని ఎదురుచూశారు. ఇంకా పాటలు పాడాలి మళ్ళీ పునఃప్రారంభం అన్నారు. ఇకవారిసంతోషానికి అంతులేదు. అభినందించారు. ఆయన అలసిపోయినట్టున్నారు. ఏమి అది అంతా అతని చేతుల్లో ఉంది. మేమువాళ్లకు ఏమీ అర్థంకాలేదు. అలాగనే అందరి చెవిలో ఇంగ్లీషులో మిస్ వ్యాజ్ అంటారు.

ఇదే ఉమాదేవి మంచి ఉద్యోగులున్న ఈ కాలంలో మంచి మనుష్యులు. సమాజానికి కావలసిన సంస్కారం ఉంది. ఇటువంటి నటులు తెలుగువాళ్ళకు ఇష్టమైన నటులు తెలుసుకుంటారు. ఇంక తెలుగువాళ్ళు ఇష్టపడ్డ "మేము ప్రసిద్ధ నటులము. హైదరాబాదు అబ్బాయిలు" అనుకోవాలి. అటువంటి నటులను ప్రదర్శించాలి. బహుశా ఇక్కడివారికి నాటకం అంటే ఏమిటో తెలియదు. గాంధీ మీదా మాకు తెలుసు. ఎవరో ఒకరు దిన్నగా అభివృద్ధికి మార్గదర్శకులు. ఒకరోజు నవలా పాత్ర అభినయించాలి. అన్ని అర్థాలు తెలుసుకొని వాళ్ళకి Satisfaction ఉండాలి. మొత్తం నాటకం అంతా ఇలావుండడం వల్ల కొంతమంది తెలంగాణలో ప్రజలంతా వారిలో వారికి సంతోషం కలిగించారు. చిత్రవంతులు, ఆటలు, ఆటపాటలు, పాత్రధారులకు చదవాలి, కళల్లో అభివృద్ధి చెందాలి. ఆగకుండా, వారినటనం నటనంగాను నిజంగావారేచేశారు. అనిపిస్తుంది. తక్కిన నాటకాలు ఇట్లాగే ఉండాలని హైదరాబాదువారికోరిక. తెలుగులో నటనంతో వచ్చింది అని అదేప్రజలందరికీ సంతోషం కూడా అనిపించింది.

అనుపోయిన

పాఠకులకు మనవి

మా కార్యాలయమందు కొన్ని సంకటములవలన పేజీలను తగ్గించవలసి వచ్చుటయేగాక పత్రికను పంపించుటయందు ఒకరోజు ఆలస్యమైనందుకు పాఠకులు మన్నింతురుగాక.

వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక

శ్రీ భావనామ సం॥ నిజ వైశాఖ బ॥ ౩

గురువారము

మందుగుండులపై వ్యామోహము

మహా ఘనత వహించిన నిజాం ప్రభువుగారు మతవిషయకమైన యొక ఫర్మానాలో మందుగుండులపై ప్రబలియున్న వ్యామోహమును సందర్భవశమునసూచించి ఆవ్యామోహమువలన కలుగుచున్న ప్రాణ ధననష్టములయెడ భీతిని వెల్లిబుచ్చుచున్నారు. శ్రీ ప్రభువరేణ్యులు నుడివినట్లు ఈ వ్యామోహములో సమయాసమయ జ్ఞానము కూడ నశించుచున్నట్లున్నది. ఏలయన సంతోషసమయమునసేగాక దుఃఖసమయమున కూడ సాధారణముగా సంతోషసూచకములగు నీ మందుగుండులు కాల్చబడుచుండుట విచారకరము.

మందుగుండు కాల్చుట మంచిదిగాదను ప్రస్తావము మతసంబంధ విషయములో సందర్భవశమున వచ్చినను ప్రభువుగారి హృదయము అసంగతముగనసూచనగా తెలియుచున్నది. దుఃఖసమయమైనను, సంతోష సమయమైనను ద్రవ్యమును మందుగుండుకాల్చి వ్యయము చేయుటయే ప్రభువుగారి కిష్టముకాదు. ఇక సంతోషచిహ్నమైన ఈపనిని దుఃఖము చూపవలసిన సమయములో ప్రభువుగారెట్లు ఆమోదింపగలరు? మందుగుండు సామగ్రిని ఉమసులలో కాల్చివేయు ఆచారమును మాన్పుమాన్పు ననుసరించి ప్రభుత్వమువారు దృష్టిలో నుంచుకొనియుండుట సంతోషింపదగిన విషయము. మందుగుండులను కాల్చుటవలన నిష్ప్రయోజనమగు ధనవ్యయమేగాక అనేకసమయములలో ప్రాణోపద్రవములును గలుగుచున్న వనుమాట సత్యము. ఈవిధముగా ప్రాణత్యాగమునకు అవసరమేమియు లేనప్పుడు మందుసామగ్రుల నుపయోగించి ప్రాణ నష్టములకు అవకాశము నిచ్చుట తెలివితక్కువతనము గాకవేఱగునా? ఈ దృష్టితో చెరలాటలమును ఎంతత్వరగా మాన్పు మాపిన అంత మేలు.

దీనికి శాసనములకన్న ప్రబోధ ప్రచారము తే ఎక్కువగా తోడ్పడగలవు. శాసనము వేసే ప్రజలకు మనస్సును నష్టపరచునని పించును. ముఖ్యముగా సాధారణమైన సాంఘికాచార విషయములలో కఠినశాసనము చేయుటయన జనులకు ప్రభుత్వమువారు అనవసరముగా పనిలేని పనులలో జోక్యము కల్పించుకొనుచున్నారని కనిపించును. ఈవిషయములలో వ్యావహారిక పరివర్తనము కొద్ది కష్టముతో సులభసాధ్యమైయుండ కఠినచర్యకు దిగుట కంటకమార్గమును త్రొక్కుటగదా! అజ్ఞానము కారణముగా నిలిచియుండు దురాచారములు జ్ఞానవ్యాప్తి కల్గినంతనే నశించక సియున్నవి. అందువలన త్యాగబుద్ధిగల విద్యావంతులు సంఘములు ప్రబోధము చేయుటకు రాష్ట్రములో అవకాశము లుండవలయును. మన రాష్ట్రములో నట్టి అవకాశములు లేవయ్యెగదా? దయామయులగు ప్రభువరేణ్యుల దృష్టిని ఈ విషయము ఆకర్షించగలిగినచో త్వరలో మేలు కలుగవచ్చును.

ఈలోగా ఫర్మాను ఏమతను విషయములో నుద్దేశింపబడెనో ఆమతమువారు మాత్రమేగాక ఫర్మానునందు పేర్కొనబడిన ఆచారమునకు దాసులైన ప్రతియొక్కరును ప్రభువుగారి అభిప్రాయమును సరిగా గ్రహించి ప్రభుత్వమువారు చర్యగైకొనవలసిన అవసరము వచ్చులోపలనే ఆదురాచారములను సడలదీసికొందురుగాక! దేశములో ఎందరో దరిద్రులు తినుటకు తిండిగాని పరుండుటకు వసతిగాని లేక అల్లాడుచుండ అనవసరముగా మందు కాల్చుటకై ధనము వినియోగించుట ఎంతక్రూరమో, అదేద్రవ్యమును ప్రభువుగారి అభీష్టప్రకారము బీదలకు అన్నవస్త్రముల నిచ్చుటకు వినియోగించిన ఎంతమంచిదో జనులందరును తమ అంతఃకరణములలో పునఃపునః పర్యాలోచన చేసికొని నిజము గ్రహింతురు గాక!

విపరీతములైన అగ్నిభయములు

ఒకటి రెండు నెలలనుండి యావద్భారతదేశములో కాలపరిస్థితులను జూచిన ముఖ్యముగా గోచరించు క్రొత్తవిశేషము ఎండల తీక్ష్ణత్వము, అగ్నిప్రమాదములు ఎక్కువగా నుండుట. ఢిల్లీ, కలకత్తా, మదరాసు—సముద్రతీరప్రాంతములలోకూడ ఎండ వడదెబ్బకు స్పృహతప్పుటయు, ప్రాణాపాయము కల్గుటయుకూడతటస్థించుచున్నవి. మన హైద్రాబాదు రాష్ట్రము కూడ ఈదెబ్బకు గురియైయున్నది. ఎండవడను గూర్చి జిల్లాలనుండి వచ్చువార్తలును, నగరపరిస్థితులును గూడసంతాపకరముగా నున్నవి.

ఈ ఎండకుతోడు నిప్పంటుకొని గ్రామములు గ్రామములే కాలిపోవుచుండుట దుఃఖకరమైన విషయము- హైద్రాబాదు రాష్ట్రములో ఒక నెల లోపుగా నాల్గు అగ్నిప్రమాదములు సంభవించియున్నవి. సిద్దాపురం, మక్కాపురం, సింగరేణి బూర్గంపహాడు గ్రామములు యింతవఱకును అగ్నిబాధితములైన వాటిలో చేరినవి. అన్నిటిలోను బూర్గంపహాడు, సింగరేణి గ్రామములలో ఎక్కువనష్టమైనదని తెలియుచున్నది. రాష్ట్రమందు ఉదారపురుషులు తమ సోదరుల కష్టములను తీర్చుటకై వెనుకాడరని, మాకు నమ్మకము గలదు.

స్థానిక వార్తలు

మెదకునందు తీవ్ర గ్రీష్మతాపము

చెన్న రాజధానియందు ౧౧౫ డి. గ్రీల ఎండ కాయగా ప్రజలు తాళలేక బాధపడుచున్నారని, అచటి వార్తలు తెలుపుచుండ హైద్రాబాదునందు ౧౧౨ మరియు మెదకునందు ౧౧౮ డిగ్రీల వేడిమి కలదని తెలియుచున్నది. నిజాము రాష్ట్రమున సుమారు ౫౦ సంవత్సరముల క్రితము ఇంతటి వేడిమి కానరాలేదు.

దొంగముల్కీ సర్టిఫికేటు కేసువిచారణ

నిన్న టిదినము దొంగముల్కీ సర్టిఫికేటు కేసువిచారణ మీర్ ముస్తఫాఅలీఖాను గారి సమక్షమున విచారణకు వచ్చెను. ప్రథమదోషియగు దర్యాసర్వేశ్వర చయనులు నిర్బంధింప బడనందువలన కేసు వాయిదా వేయబడెను.

హరిజన సేవా సమితిఆయ వ్యయములు

హైద్రాబాదు హరిజన సేవాసమితివారు ఈసంవత్సరము ఏప్రిల్ వరకు 1,198_4_11 వినియోగించిరి. అంతటి ధనము ప్రోగుచేసిరి.

ఆదాయవివరములు		వ్యయము	
చందాలు	67_0_6	కార్యనిర్వాహణ	351_7_11
దానములు	481_0_0	ప్రచారము	167_12_4
కేంద్రసంఘము నుండి	318_6_3	సంక్షేమపనులు	648_12_6
హరిజనదినము నాడు	309_2_7	అప్పు	26_3_3
సభ్యులనుండి	37_6_8		
అప్పు	47_12_0		
	1,198_4_11		—:ముకోటిక

ఉద్యోగవిషయములు

గులాము ఖాదరుఖాను గారు, రాజాపేట సంస్థానమునందు మున్సిఫుగా నియోగింపబడిరి.

సుంకముల శాఖాధ్యక్షులగు నవాబు రుస్తుంజంగ్ బహద్దూర్ గారు పట్టణమునకు విచ్చేసిరి.

ప్రధానామాత్యుల యనుజ్ఞానుసారము మహబూబాబాదు తాలూకా మున్సిఫులగు మౌల్వీ గులాంమహమ్మద్ ఖాన్ సా॥ వ్యాధిగ్రస్తులగుటచే ౧౫ దినముల అర్జితసెలవుపొందిరి. మహాదేవపురము సెలవుగైకొనిరి. వారిస్థానమున మౌల్వీ కమాలుద్దీన్ సా॥ తాత్కాలికముగా పనిచేసిరి.

మాన్వి తాలూకా మున్సిఫులగు మౌల్వీ గులాంమహమ్మద్ సా॥ సెలవు గైకొనగా వారిస్థానమున మౌల్వీ అబ్దుల్ బ్బారుసా॥ తాత్కాలికముగా పనిచేసిరి.

న్యాయశాఖా మంత్రుల యాజ్ఞానుసారము రాజాపేట సంస్థానపు ఖజానాకు మున్సిఫుగా మౌల్వీ గులాం ఖాదరుసా॥ వకీలు ఒక సంవత్సరముకొఱకు నియమింపబడిరి.

కే. శే. గోవర్ధనగారు

డిస్ట్రిక్టు పోలీసు ఆఫీసరగు వీ. ఎస్. గోవర్ధనగారు (పూర్వపోలీసు శాఖాధ్యక్షులు) కీర్తిశేషులైనందువలన నేటిదినము సెలవిచ్చబడెను. గోవర్ధనగారు క్రైస్తవ మతస్థులై సుమారు ౩౦ సంవత్సరములు పోలీసుశాఖయందు కొన్ని వత్సరములు కడు నిపుణతతో పనిచేసిరి. వీరు గత సంవత్సరము పోలీసుశాఖనుండి ఉపకారవేతనముగొని ఇంగ్లాండునకేగిరి.

గ్రంథ నిషేధము

సంయుక్తరాష్ట్రముల యందలి అలహాబాదు ముద్రణాలయమున ముద్రింపబడిన, సంకేతము '' అను గ్రంథము నిజాం రాష్ట్రమున ప్రభుత్వమువారిచే నిషేధింపబడెను

కాలమాన నివేదిక

౨౧ మే ౧౯౩౪ తో అంతమగువారము

శీతోష్ణస్థితి

రాష్ట్రమంతయు ఎండవడ చాలా ఎక్కువగానుండెను. అప్పుడప్పుడు కొంచెము మబ్బులు తేలికగా కనబడు చుండెను

వ్యవసాయ పంటలు

రాబీ కోత కొన్ని చోట్లలో పూర్తియగుచున్నది; మరి కొన్ని చోట్లలో పూర్తియైనది. రాబోవు ఋతువునకు సేద్యము చేయబడుచున్నది.

మేత, నీరు

నల్గొండ, ఆదిలాబాదులలో కొన్నిచోట్ల త్రాగుట కు మంచినీరు చాలినంత లేదు. వరంగల్లు, మెదకులలో కొన్ని చోట్లలోను పచ్చిగడ్డి తక్కువైనది. అంతకుతప్ప మరియే లోపము లేదు. వరంగల్లు, కరీంనగరు, ఆదిలాబాదు, ఔరంగాబాదు, బీడు, నాందేడు, ఉస్మానాబాదు జిల్లాలలో పశువ్యాధి ప్రబలియున్నది.

ధాన్యముల ధరలు

గోధుమలు	కాలీ రూ ౧ కి	౯౹౪	సేర్లు
బియ్యము	,,	౯౹౪	,,
జొన్నలు	,,	౧౬౹౪	,,

[ఇవి రాష్ట్రమునకంతయు సరాసరి లెక్కైన చిల్లరధరలు]

హైదరాబాదు నగర జనన మరణములు

హైదరాబాదు మునిసిపాలిటీ లోబడిన ప్రదేశములో ౧౩ మే ౧౯౩౪ మొదలుకొని ౧౯ మే ౧౯౩౪ తో అంతమగు వారములో మొత్తము ౨౦౨ మంది మరణించిరి; ౧౦౧ మంది పురుషులు, ౬౬ మంది మలేరియాజ్వరముచే, ౨౯ మంది స్ఫోటకముచేతను, ౨ గురు నెత్తుటిభేదుల వల్లను, ౩ మంది అకస్మికముగాను ౮ మంది శ్వాసకోశవ్యాధులవల్లను, [illegible] మంది యితరరోగములవల్లను మరణించిరి. [illegible] మంది పురుషులు, ౫౨ మంది స్త్రీలును జన్మించిరి.

మొయినుద్దౌలగారి పులివేట

గతసంచికయందు నవాబు మొయినుద్దౌల బహద్దరు విరాధాబాదు అడవియందు పులివేటకు వెళ్ళిరని ప్రకటింపబడెను. దాని వివరము లిట్లు తెలియవచ్చినవి:—

మే ౨౧ వ తేదివాడు ౩ గంటలకు నవాబుగారు పుష్పకపేటకు సమీపమందు సంచరించుచుండిరి. అంతట వారికి అకస్మాత్తుగా పెద్దపులి గోచరించెను. వెంటనే యది తుపాకిగుండునకు గురియయ్యెను. కొన్ని నిముషముల పిదప మరియొక పులి గోచరింపగా అదిగూడ నవాబుగారిచే చంపబడెను. సాయంత్రపుసమయమున నవాబుగారు ఆచటినుండి బయలుదేరిరి. రెండుపులుల శవములు మోటారు లారీలో ఇక్కడకు తీసుకొనిరాబడెను.

రాకపోకలు

నవాబు [illegible] బహద్దరువారు మహబూబునగరము పర్యటనము ముగించుకొని హైదరాబాదు చేరిరి.

నవాబు [illegible] బహద్దరువారు రాబోవు సోమవారమునాడు [illegible] తెలియుచున్నది.

గాంధిమహాత్ముని హరిజన యాత్ర

కేరళదేశములో మహమ్మదీయులు
స్వాగత మొసగుట

గాంధిమహాత్ముడు మున్నగువారు పాలఘాటులోను భగవతు పురమునందును సభలలో పాల్గొని మే ౨౭ నాడు రాత్రి కోజికోడునకు వచ్చిరి. ఇచట బహిరంగసభకు పెక్కువేల మంది వచ్చిరి. ఆసభలో మహాత్ముడు ఉపన్యసించెను. ఇచటనుండి చాలమంది మహమ్మదీయులు కూరియా అను గ్రామమునకు రెండుమైళ్ల దూరమునున్న ఒక గ్రామమున మహాత్ముని కలసుకొనిరి. వారు అల్లాహో అక్బరు అని జయధ్వానములొనరించుచు నచట మహాత్మునకు పుష్పమాలలను సమర్పించిరి. అచటనుండి మహాత్ముడు మున్నగువారు వటకరకు వచ్చిరి. మే ౨౮ నాడు మౌనవ్రతము.

సంచార కార్యక్రమములో మార్పు

జూను ౧౧ వ తేదివరకు ఉత్కళమున కాలినడకను సంచారము; ౧౨ వ తేదిన బొంబాయి మెయిలులో బాలసోరునుండి ఖరగపూరు నాగపూరులమీదుగా బొంబాయి వెళ్ళుట; ౧౪ వ తేది ఉదయమున బొంబాయిచేరుట; ౧౪ మొదలు ౧౯ వ తేదివరకు బొంబాయినగరమున నుండుట; ౨౦ మొదలు ౨౫ తేదివరకు పూనాలోనుండుట. ౨౬ వ తేదిన పూనానుండి అహమదాబాదు వెళ్ళుట; ౨౭ మొదలు జూలై ౩ వ తేదివరకు అహమదాబాదులో నుండుట; ౪ వ తేదిన అజమీరు, ౬ వ తేదిన కరాచీకి వెళ్ళుట: ౭ మొదలు ౧౧ వ తేదివరకు కరాచీలో నుండుట; ౧౨ వ తేది లాహోరుకు బయలుదేరుట. ౧౩ మొదలు ౧౭ వ తేదివరకు లాహోరులోనుండుట. ౧౯ మొదలు ౩౧ వరకు సంయుక్తరాష్ట్రములలో కాశీలోను కాన్పూరులోను యుండుట. ఈరీతిగా కార్యక్రమము నిర్ణయింపబడెను.

మహాత్ముని ప్రకటన

నేనిప్పుడు ఉత్కళమున కాలినడకను సంచారము చేయుచుండుటవలన నాకు చాలతృప్తిగా నున్నది. ఇటీవలిలో నేను మరల రైళ్లలోను మోటారులలోను ప్రయాణము చేయుట నాకు ఇంతమాత్రము యిష్టము లేదు గాని నేను తమరాష్ట్రములకు వచ్చితీరవలెనని బెంగాలువారు తప్పక వారందరును నిర్బంధించుచున్నారు. కాలినడకను సంచారము చేయుటయే చాలమంచిదని అందరునుగూడ నంగీకరించిరి. ఒక్కొకరాష్ట్రములో మూడునాలుగు రోజులు పాదచారినై సంచారముచేయుచు మధ్యమధ్య మోటారుకారులలోను రైళ్ళలోను సంచారము చేయుచుండుటవలన కలుగవలసిన ఆధ్యాత్మికమగు ఫలితమునకు భంగముకలుగును కావున నేనును రాష్ట్రములలోని సంఘములవారును కలసి ఆలోచించి ఒక సమాధానమును కల్పించుకొంటిమి అందువలన నిపుడీరీతిగా సంచారకార్యక్రమము మరల నిర్ణయింపబడెను. ఒక్క రాష్ట్రమునందు నేనొక్క నగరమునందు మాత్రమే యుందును. సంయుక్తరాష్ట్రములలో అనేక రాష్ట్రములు చేరియుండుటచే నచట మాత్రము రెండు నగరములలో నుందును. అందువలన వేలకొలది ప్రజల సందడి లేకుండపోవును. ఈమార్పు హరిజననిధికి ధనమును సమకూర్చుటకు మాత్రమే పనికివచ్చును గాని అస్పృశ్యతా నిర్మూలనమును గూర్చి ప్రజలకు బోధించుటకు పనికిరాదు. ప్రతిరాష్ట్రమునను అస్పృశ్యతా నిర్మూలనము నిమిత్తము పనిచేయుచున్న వారందరును నేనుండు నగరమునకువచ్చి గత ఆరునెలల సంచారములోను కలిగిన ఫలితమును తెలుసుకొనవలెను. భావికర్తవ్యమును గూర్చి ఆలోచింపవలెను. ఆరాష్ట్రమునందు ఆనగరమునందలి నేను మరియొకచోటికిని వెళ్లవలసిన అవసరము కలుగగూడదు. అనగా నచ ఒక బహిరంగసభలోను ఒక స్త్రీలసభలోను మాత్రమే ఉపన్యాసములను యేర్పాటు చేయవలెను. నేను హరిజనులతోను సనాతనులతోను కలసి మాట్లాడుటకు యేర్పాటుచేయవలెను. అని మహాత్ముడు తెలిపెను.

బీదరులో ఆర్యసమాజ వార్షికోత్సవము

తాలూకాదారు అభ్యంతరము
హోంసెక్రెటరీవద్ద మొఱ

సికింద్రాబాదు; మే ౨౫:—

బీదరుజిల్లా [illegible] ఆర్యసమాజ వార్షికోత్సవము జరుపుటకును [illegible] సెక్రెటరీయగు నవాబ్ [illegible] గారిని సుప్రసిద్ధ వ్యాయామవాదును ఆర్యసామాజికుడును [illegible] గారు సందర్శించి గతవర మమవుతీరాయు [illegible]

మందిరసముల వ్యాపారము

హద్దుబోర్డులో పంచుటకు శాసనము

మందిరసను విచారణసంఘమువారి రిపోర్టుపై రాష్ట్రీయ ప్రభుత్వములు తమ అభిప్రాయములను భారత ప్రభుత్వమునకు అందజేసినవి. మందిరసను వ్యాపారమును హద్దుబోర్డులో పంచుటకు భారత ప్రభుత్వమువారు చట్టమును కృషి సల్పుచున్నారు. [illegible] రాష్ట్రీయ ప్రభుత్వముల అభిప్రాయము [illegible] సభ జూలై ఆగస్టు సమావేశమున యీచిత్తు చట్టమును ప్రవేశపెట్టుటకు వ్యవధి చాలకపోవచ్చును.

నన్ను జైలుకు పంపుడు

పంజాబు గవర్నరుకు లేఖ

విలుప్రూరు; మే ౨౫:—

౧౯౦౯ మొదలు ౧౯౨౦ వరకు [illegible] ఉద్యమమునందు యావన భారత సభలోను చేరి పనిచేసితిని. పోలీసుగూఢచారిగా నుండుటకంగీకరింపనైతిని అందువలన సి. ఐ. డి. శాఖవారు నాపై ప్రాగహముపూనిరి. ౧౯౨౯ సెక్షను ప్రకారము నావద్ద పూచీకత్తు పుచ్చుకొనిరి. పంజాబుపోలీసులకు వెరచి నేను సంయుక్త రాష్ట్రములకు వెళ్లితిని గాని అచటగూడ పోలీసు నన్ను విడువలేదు. అందువలన నేను బొంబాయి వెళ్లితిని అక్కడగూడ నాపరిస్థితి తొలగలేదు. నేను విప్లవకారుడనని పంజాబు పోలీసువారిచెంత కోరిననుసారము నేను దుకాణము పెట్టగా నా దుకాణమువద్ద మాత్రమే గాక నా దుకాణమునకువచ్చి సరకులనుకొనువారి యిండ్లవద్దగూడ పోలీసులు కావలియుండుటచే నా దుకాణమునకెవ్వరును రాకుండపోయిరి. తరువాత నొక యూరోపియను వర్తకసంఘమున నేనుద్యోగిగా చేరితిని. పోలీసువారు యజమానులతో చెప్పగా నన్ను వారుతొలగించిరి గాన నేను విధిలేక మరల విలుప్రూరుచేరితిని. నేను తిండితినుటకుగూడ నాకెట్టి ఆధారమును కనబడుటలేదు. నన్ను మరల చెరసాలకు పంపినచో నేను శాంతముగా జీవితశేషమును గడిపెదను గాన దొరతనమువారు నన్ను గ్రహించి చెరసాలకు పంపగోరెదను. ఇందులకుగూడ దొరతనమువారంగీకరింపనిచో దాని ఫలితమునకు మీరే బాధ్యులగుదురు" అని విలుప్రూరు నవయావన భారతసభకు మునుపు అధ్యక్షుడుగానుండిన శ్యామలాలుగారు పంజాబుగవర్నరుకు వ్రాసిరి.

అక్రమదిగుమతుల నణచుయత్నములు

బ్రిటిషు ఇండియాలోనికి పర్షియా మున్నగు ప్రాంతములనుండి అక్రమముగా నెండిదిగుమతి యగుచున్నది. పరిస్థితులను పరిశీలించుటకు సలహాయొసంగుటకు గాను మోహన్. యం. పటేల్ ఐ. సి. యస్ గారిని ప్రత్యేకఉద్యోగిగా నియమించిరి. పార్కరుజిల్లా, పిండుకచ్చి సంస్థానము మున్నగు ప్రాంతములందు కస్టమ్సు ఉద్యోగులను నియమించవలెనని వీరు సలహా నొసంగినటుల తెలియుచున్నది.

కథియవారు [illegible] రేవుల ద్వారా అక్రమ వ్యాపారము జరుగుచున్నటుల ప్రభుత్వమునకు నిదర్శనములు కానరాలేదు. అధికారులు [illegible] [illegible] సహాయమునుగూడ ప్రభుత్వమువారు అపేక్షించుచున్నారు. అక్రమవ్యాపారము జరుగుచున్నటుల [illegible] మువలన స్పష్టమైన పక్షమున ప్రభుత్వము పరిస్థితులను చక్కబెట్టుటకు తగినచర్యలు [illegible]

మలయాదీవులకు కార్మికులు

౧౫౦౦ మంది బయలుదేరుట

నాగపట్టణము మే ౨౬:—

నాగపట్టణ మలయాప్రభుత్వ ఎమిగ్రేషను ఏజంటుద్వారా మే ౨౬ నాడు ౨౫౦ మంది పనివాండ్రు మలయాద్వీపములోని రబ్బరు ఎస్టేటులలో పనిచేయుటకుగాను పంపబడిరి. కార్మికులను తీసికొనివెళ్లుట ౧౯౩౦ సం॥ మానివేసిరి. మరల కార్మికులను తీసికొనివెళ్లుట ఇదే ప్రథమము. ౧౫౦౦ మంది కార్మికులు తమ స్వంత ఖర్చులతో మలయాలో కూలిపని [illegible] చేసికొనుటకు గాను వెళ్లుచున్నారు.

హైదరాబాదు
బజారు ధరలు

(కోడూరపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజి)

31—5—1934

గోధుమలు:-జెలాల్య మొదలు పల్లా 1కి		రు12	4
	వరకు	13	12
బియ్యము:—దొడ్డువి	మొ	10	8
నావకరాంలు క్రొత్తవి మొ		11	8
	వరకు	12	0
డిటో	పాతవి	12	8
	వరకు	13	0
,, క్రిచిసాం బారులు	క్రొత్తవి,,	13	0
డిటో	పాతవి	15	0
,, రామసాగరాలు	క్రొత్తవి	11	12
డిటో	పాతవి	12	2
శనగలు	పెద్దవి	10	8
	చిన్నవి	9	8
కందిపప్పు	పెద్దవి మొ	14	4
	వరకు	14	0
	చిన్నవి	13	8
	వరకు	14	0
పచ్చపెసలు		8	12
	వరకు	9	0
పెసలపప్పు		13	8
నల్లపెసలు		6	4
మినుములు		8	12
మినప పప్పు		14	0
ఉలవలు		4	12
జొన్నలు		9	3
శిరిసెనగలు		12	1
పుప్పు		11	12
తెవుడు		3	0
ప త్తిగింజలు	మొ	6	4
అలచందలు		9	0
అనుములు		6	8
బటానాలు		8	0
బెల్లము		20	0
ఎఱ్ఱచక్కెర		10	0
వేరుసెనగ గింజలు చిన్నవి మొ		10	4
సనుపు		14	0
మిరపకాయలు	మొదలు ,,	65	0
	వరకు	70	0
చింతపండు మొ		8	8
	వరకు	9	4
మెంతులు మంచివి 16 సేర్లకు		2	0
అల్లం 12 సేర్లకు	మొదలు	1	12
వేరుశెనగనూనె	శే 12 కి	2	5
నెయ్యి	శే 40కి	52	0
తెల్లగడ్డలు మొ.	శే 12 కి	2	[illegible]
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	4	0
	వరకు	4	5
మద్రాసు చక్కెర	దొప్పున	13	10
	వరకు	13	10
సెనగలు	మొ	11	2
సెనగపప్పు	మొ	14	4

[illegible] ధారకము

(మిక్కిలి [illegible])

31-5-1934

మాక కల్డారు రూపాయల కొనుగోలు.

ధర హాలీ రూ ౧౧౫౦-౦-౦

మాకు కల్డారు రూపాయల అమ్మకము

ధర హాలీ రూ. ౧౧౬-౧౫-

కడపటి వార్తలు

బొగ్గుగనుల పనివాండ్ర సమ్మె

౧౪౪ వ చట్టము ప్రయోగము

(స్వకీయవిలేఖరి)

సింగరేణికాలియరీసు; ౨౫-౫-౧౯౩౪:—

సింగరేణి బొగ్గుగనులలో పనివాండ్ర సమ్మె సందర్భమున అవ్వల్ తాలూక్దార్, జిల్లావరంగల్లు గారు పలుగురు ఒక చోట చేరరాదనియు, ఉత్సవములు జరుపరాదనియు నిషేధించుఆజ్ఞ నొసగిరి. దానియొక్క ప్రతి క్రింద యొసగబడినది.

తాలుక్దారు సా॥ ఆజ్ఞ

ఆదాలతు ఫౌజ్దారి మహకమె అవ్వల్ తాలూక్దార్ (దౌరా) జిల్లెవరంగల్ గారి ఆజ్ఞ:—

పోలీసు రిపోర్టువలను, మరియితర సాక్ష్యములవల్లను తెలియుచున్న దేమనగా, కొందరు కాలరీలలో గొప్పఉపద్రవములు కలుగనున్నవని యు, అల్లరులు జరుగవచ్చుననియు భయముగలదు. వీటినాపుటకు వెంటనే తగుచర్య గైకొనుట అత్యవసరము. కనుక జాబితా ఫౌజ్దారీ సర్కారిలి ౧౪౪ దఫా ప్రకారము ఆజ్ఞ యివ్వబడుచున్న దేమనగా, నేటినుండి రెండువారముల వరకు అయిదుగురు లేక అయిదుగురికంటె ఎక్కువమంది, లాఠీలు, లేక యితరఆయుధములు తీసికొని ఒక చోట చేరకూడదు; ఏ దారినిగూడ పోకూడదు. దీనికి వ్యతిరేకముగా నడచిన యెడల పోలీసువారు తగుచర్య గైకొందురు.

౨౩ తీరు ౧౩౪౩ ఫసలీ

దస్తఖతు

అవ్వలు తాలూక్దారు, వరంగల్లు జిల్లా

చిన్నచిన్నమంది కొంతమంది బొగ్గుగనుల పనివాండ్రు తమ పనులలోనికి వెళ్లుచున్నట్లు తెలియుచున్నది. పనికివెళ్లు వారికి తగినరక్షణ యొసగబడుచున్నది

తుఫాను

మే ౨౯

రాజషాహీ సదర్ సబ్‌డివిజను పడమటి భాగములో పెద్దతుఫానువల్ల ఒకరు చచ్చిరి ఆరేడుగురు గాయములయ్యెను. కొన్ని భవనములు కూలిపోయెను.

పరశురామ ప్రీతి

మే. ౩౦

బెజవాడలో వేయిఇండ్లు కాలిపోయెను. ప్రాణనష్టము తక్కువ కొన్నిమేకలు, ఎద్దులు మరణించెను మచిలీపట్నం జిల్లాలో ఆ౦చిపట్టలో ౧౫౦ యిండ్లు మే ౨౫ వ తేదీ రాత్రి కాలిపోయెను.

డార్జిలింగులో బెంగాలు గవర్నరుపై చేయబడ్డ హత్యాప్రయత్నమునకు సంబంధించిన యిద్దరిలో వొకరగు భగీరథపాల భట్టాచార్యజీకి ఆరేండ్ల కారాగారశిక్ష విధించబడెను అప్పీలులో అది మార్చబడి అతని మరణశిక్షగా మార్చబడెను.

గాంధీమహాత్ముడు బొంబాయి ౧౯ వ తేదీలో బెంగాలు పోలీసు. సంయుక్త రాష్ట్రముల లో కాశీ, కాన్పూర్ మొదలగు ప్రాంతములను చూచునని స్పష్టమైనది మహాత్ముడు మే ౨౯ తేదీ రాత్రి బయలుదేరెను ఆ సాయంకాలము త్రైలస్ఫులో ఉపన్యసించి బొంబాయిలో మకాం చేయునని సంయుక్త రాష్ట్రములలో కాంగ్రెసు పార్లమెంటరి పార్టీ స్థాపించుట విషయమై మహాత్మునితో ఆలోచనలు జరుగుచున్నవి.

మహాత్ముడు అసోసియేటెడ్ ప్రెస్సు విలేఖరి అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు పబ్లిక దేవాలయములలో పూజచేయుటకు హరిజనులకు తక్కినవారితో సమానమైన హక్కు ఉన్నదని తానొప్పుకొన్నను ఆహక్కు వున్నట్లు చూపుటకు హరిజనులు సత్యాగ్రహము చేయుట తనకిష్టము కాదు అని చెప్పెను.

చిన్న యుద్ధము

ఫ్రెంచిఇండియా సేన అధికారులు పటిశాలను, బ్రిటిషు అధికారులు, వారు వాజీర్లా (ఇండియా సరిహద్దు) లో శాంతిని కాపాడుటకై వినియోగించబడుదురు. వారు రాజకీయాధికారికి బాధ్యులైయుందురు. వారు [illegible] ఒక సైనిక శిబిరము స్థాపించుటకై స్థలమును చూచుచుండగా ౨౫౦ మంది వజీర్లు వారిపైబడి కొట్టిరి; సైన్యము ఆ కొట్టు కొంతమంది గాయపడినవారితో దగ్గరనుండు ఒక చోటికి పారిపోయిరి. కొట్టిన వజీర్లు ౧౯౧౯ తరువాత బ్రిటిషు ప్రభుత్వముతో శ్వాంగా సంధి చేసుకొనవలెనని [illegible] లేని, భావాన్ని విస్తరింపు, ౫ లేగాని సంస్కరణల ప్రయోగము కనబర్చిరి. ఇప్పుడు బ్రిటిషు యిండియా సేనయొక్క తమ ప్రదేశములోనికి వచ్చుచున్నదను క్రోధము వారిలో దీనితో కలిసి జరిగినదాని ప్రేరించియుండును.

భారతీయులు కొందరు హిమాలయ శిఖరములలో ఎవరెస్టు ఎక్కబోవుచున్నారు. దీనిని యేర్పరచినవారు ఓ. టి. డి. బోసి. ఇతడు తక్కినవారితో జూను ౩ వ తేదీ కలిసికొని పోవును.

సంయుక్త రాష్ట్రములలో ఉమద్ద సాత్న్రాలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానములు అందరికి తెలియజేయబడుచున్నవి చాలామంది శాసనసభలకు పోవు ఉత్సాహము చూపుచున్నారు. స్వతంత్ర ప్రతినిధులుగా నుండుటకును ప్రయత్నములు సల్పబడుచున్నవి. కాని ప్రత్యేక నియోజకవర్గముల శాంతమాత్రము యిష్టపడలేదట.

నేపాళ ప్రతినిధులు మే ౩౦ తేదీ జార్జి చక్రవర్తి రాజప్రతినిధిని దర్శించిరి.

జపాను నావిక సేనానాయకుడగు టోగో గారు మరణించుటచే జపానుదేశమంతయు శోకముతో నున్నది జూను ౫ వ తేదీ ప్రభుత్వము వారు అంత్యక్రియలు జరిపింతురు.

బొలీవియా పెరుగ్వే దేశముల మధ్య యుద్ధభయము లేదు. సర్వరాజ్యసమితి పరిష్కారమును చెప్పెను అని చెప్పబడినది. ఇప్పుడు ఆ వివాదము ఉపసంహరించుకొనబడినది

చీవాలీకు కొన్నిలు పెరుగ్వేబొలీవియాలకు ఆయుధములను మందుసామానులను ఆయుధములకు పంపవద్దని ప్రభుత్వములను కోరియుండెను. వీరి ప్రభుత్వములు తాము [illegible] వాటికి అంగీకారము సంపూర్ణమైన తీర్మానించబడినది.

యుద్ధభయం

రష్యాకును మాంచుకును సరిహద్దు [illegible] దానిని మాంచూకోటీలు ఉపయోగించుట రష్యాకు యిష్టములేదు దానివల్ల కొన్ని రోజులనుండి సోవియటువారు (రష్యావారు) తమసరిహద్దుకు దగ్గరగాపోవు మాంచూలో టీకు హెచ్చరికలు చేసినను వినకపోవుటవల్ల మరియుండు నేక పద్ధతి నవలంబించినారు మే ౩౦ తేదీ ఆట్టిపోటి రగినది.

వాన్ పేపను గారు పారిసుకు వెళ్లి రూటుతో ప్రవేశించుచు ఫ్రాన్సు జర్మనీలకు ఆరాష్ట్రము శాంతిగా నుండవలెననియే తమ అభిప్రాయమనిరి. నావాజాలసైన్యముల విషయములో చర్చచేయుటకు మాత్రమే వచ్చునని రి.

ఇటలీ సౌనను యొమెడ్ ఇమాంగు యింకను సంధి మరి లేను మరికొన్నిరోజులు గడువు వేర్పరుపబడినది.

సంస్థానవార్తలు

ఇందూరు అప్పులపాలగుట

బాప్నా పాలనవల్ల ఫలము

ఇదివరకు కొన్ని సందికలలో ఇందూరు సంస్థానము న బాప్నాగారు ప్రధానమంత్రి స్థానము వహించినప్పటినుం డి ఆయన పీరిధముగా సర్కారీ ఉద్యోగస్థానముల నన్నిం టిని తనబంధుమిత్రులతో నింపుట, సర్కారీ కంట్రాక్టుల న్నింటిని తనమిత్రులకే యిచ్చుటనిరంకుశుడై రాజ్యము చేసెనో వ్రాయబడియుండెను. ఆయన ఈవిధముగా ౭ సంవత్సరముల రాజ్యము చేసెను. ఆ సంవత్సరములు ఉద్యోగములోనే నిల్చి యుండుటకై మిత్రులను, పత్రికలను — ప్రచారము నిమి త్తము — ఎంతెంతో లంచములనిచ్చెను. ఇటువంటి పనులవల న తుదకు ఇందూరు సంస్థానము అప్పులపాలయ్యెను. పత్రి కల ప్రచారవాక్యఘోషలు అణగగానే నిజస్థితి బైలుపడె ను. కొందరు సుమారు ౫౦లక్షలు అప్పుని యు, మరికొందరు అంతకంటె ఎక్కువనియు చెప్పుదురు. అందుచే ఏనాటికో నాడు జరుగవలసిన ప్రభుత్వ కార్యములను జరుపుటకై బ్యాం కాయిలోను మఱికొన్ని చోట్లలోను అప్పులుచేయుటకు ప్ర యత్నములు చేయబడెనని పుకారులు బయలుదేరెను.

సంస్థానపు బీద అభ్యాముల పక్షమున పత్రికలలో ప్రచా రము ఎప్పటికి అణగుచుండెను. మహారాజా యశ్వంత రావు హోల్కారుగారు యుక్తవయస్సునందు బ్రిటిషు యి లాకాలో పనిచేసి ఉద్యోగమునుండి చాలించుకొన్న యిద్దరు సమర్థులను అధికారులను తెచ్చుకొనెను. మునుపు జడ్జీ గానుండిన సర్ గోవింద రావు మద్గాంకర్ అనువారు పరి పాలనకార్యము సంబంధించిన విషయములలో సలహాదారు లుగా నియోగించబడిరి. రాఘవన్ అనువారు ఆర్థికమంత్రి గా నియమింపబడిరి. రాఘవన్ గారు ఇందూరు సంస్థానము ఢిల్లీ వారీల చేతులలో చిక్కుకొని ఏవిధముగ నష్టపడు చున్నదో కనుగొని కొందరు ముఖ్యులగు ఢిల్లీవాలాలను ఉద్యోగములనుండి విరమింపజేసిరి, మహారాజాగారు ౧౯౩౩ జూనైలో యూరోపు సంచారమునకు వెళ్లుటకుముందు సంస్థా నములో బంధుమిత్ర పక్షపాతము ఉద్యోగ నియామకవిషయ మున [illegible] కనుగొనుటకై ఒక కమిటీని ని యోగించిరి. ఆ కమిటీలో రాఘవన్ గారు ఒకసభ్యుడు. ఇదం తయు బాప్నా గారికి కంటకమైయుండెను. రాఘవన్ గారిని తరిమికొట్టిన నేగాని తనకంటకము తొలగదాయెను. బహు శా రాఘవన్ గారు బాప్నా గారి మిత్రులలో ఎవరికో ప్రతి కూలమైన రిపోర్టులను కొన్నింటిని చేసియుండవచ్చును. అతిథానికులచు బాప్నా గారు, [illegible] యుండవచ్చును. రాఘవన్ గారు అది తనగౌరవమునకు భంగమని తలచియుం దురు. ఏదైననేమి రాఘవన్ గారు రాజీనామానిచ్చిరి. మర ల బాప్నా గారు విజయులైరి.

మరల సర్వాధికారులే గాకనే బాప్నా గారు తమకోడు కునకు అబ్కారీ కస్టమ్సు శాఖల డిప్యూటీ కమిషనర్ పదవి, తమ అల్లునికి వాణిజ్య పారిశ్రామిక శాఖ యొక్క డిప్యూటీ కమిషనర్ పదవిని యిప్పించిరి. ఈవిధముగానే మఱికొందరు బాప్నా ఆశ్రితులకు ఎన్నడు గాని లభించునని తలప వీలులేన ట్టి గొప్పఅధికారములు లభించెను. వారందరు యిప్పటికిని ఆ ఉద్యోగములను అనుభవించుచున్నారు. సర్ గోవింద రావుకు సలహానిచ్చు పనిమాత్రమే కాక కొంత అధికార మియ్యబడిన చో యిటువంటి పరిస్థితులు ఏర్పడివుండవు. ముఖ్యముగా మహా రాజా గారి సర్కారు ఉద్యోగముల విషయమున పక్షపాత మును తొలగించ జూచునపుడు ఈ పరిస్థితులుండుట సాధ్య మయ్యెడిదా?

అనర్హులకు ఉద్యోగములు

పిఠాపురము సంస్థానములో ఉద్యోగ సంబంధ పక్షపాతము

ఇందూరు సంస్థానమునకు బాప్నా గారు చిక్కినట్లో పిఠాపుర సంస్థానమునకు లాలా బాలాబక్షు మాథుర్ గారు సర్వా [illegible] నాం పిఠాపుర సంస్థాన పరిపాలనమును [illegible] ఒక యూరప్ [illegible] అధికారము [illegible] ప్రభుత్వము [illegible] లాలా బాలాబక్షు గారి [illegible] యించినాడని [illegible] ఈ విషయమై ప్రస్తుత ప్రభుత్వ [illegible] అభిప్రాయములను వ్యక్తపరచినారు. వారి [illegible] ఏకవచనముగా నున్నవి

పిఠాపుర సంస్థానములో చిరకాలమునుండి అబ్కారీ కస్టమ్సు శాఖల మేనేజరుగా పనిచేయుచుండిన వెన్నా మనేని [illegible] బి. ఏ. గారు చాలా విశ్వాసపాత్రులు; ప్రభువు నకును సంస్థానమునకును ఎక్కువ భక్తివిశ్వాసములు గలవారు. అందువల్ల తనశాఖలో లాలా బాలాబక్షు గారి జో క్యము అంగీకరించలేదు. కావున ఆయన అంతకంటె క్రింది సహాయ మేనేజరుగా క్రిందికి త్రోయబడెను. అసలు మేనేజరు స్థానమున లాలా బాలాబక్షు యొక్క కులమునకు సంబంధించిన బిషంబర్ ప్రసాద్ శాస్త్రీజీ అనువాని ఏర్పా టు చేయబడెను. శాస్త్రీజీ పూర్వచరిత్ర చాలా హీనమైన ది. ఆయన ఆ ఉద్యోగమునకు అనర్హుడని. మొన్న మొన్నటి వరకును పిఠాపుర సంస్థానపు పీనుగుల ఆఫీసరుగా నుండిన జె. ఏ. సాలాగారే కనుగొనిరి. మూడేండ్ల క్రిందట ఈ బిషంబర్ ప్రసాద్ శాస్త్రీజీ జయపూరు సంస్థానములో అబ్కారీ ఇన్స్పె క్టరుగా నియోగించబడి యుండెను. అప్పుడు జయపూరులో అబ్కారీ కస్టమ్సుశాఖల అధ్యక్షుడు అతనిపై కొంత క్రమశిక్ష చర్యనుగూడ నడిపించియుండెను. తన అధికారులకు అసత్య నివేదికలను పంపి తాను పనిచేయుచుండిన ప్రభుత్వశాఖను మోసపుచ్చినందుకై అతనికి మూడునెలల శాస్త్రీజీ విధింప బడియుండెను. ౧౯౩౩ ఫిబ్రవరిలో అతడు ఉద్యోగమునుండి తొలగింపబడెను. అట్టివానిని తిరిగి లాలా బాలాబక్షు గారు నియమించుటలో స్వార్థపరత దప్ప మరియే కారణము గాని లేదు.

ఇదివరకు శ్రీకృష్ణ బ్యాంకుయొక్క అసిస్టెంటు మేనేజ రుగానుండిన భగవత్ ప్రసాద్ ఫటక్ గారు అకౌంటెంటు ఆఫీసరుగా, లెక్కలుచేయు అధికారి నియమింపబడిరి. వీరికి అకౌంట్లు అడిటింగులంటే యేమో తెలియదు.

లాలా బాలాబక్షు గారు లాలా కాలా బకేబిహారి గారి ని ఈధూమ్యాదాయ శాఖాధికారి పదవినుండి తొలగించి స్థానమునకు [illegible] నియోగించజూచుచున్నారు. లా లా కాలా బకేగారు ౨౫ ఏండ్లు పిఠాపుర సంస్థానములో పనిచేసిరి. అందువల్ల ఆయనకు అనుభవబలము ఎక్కువగా నుండెను. అయితే ఆయన స్నేహపటుత్వము లేనివాడని యు చేతకానివాడని యు చెప్పి లాలా బాలాబక్షు గారుకు బర్కత్ గారి కి ఆ స్థానమియ్య జూచుచున్నారట. కాని పిఠాపుర సంస్థాన మునందు గ్రామములన్నియు చూచిన కో బగ్గు గారు రైతులకు గాని ప్రభుత్వమునకుగాని చేయవలసిన మేలేమియు లేదు. అయి నను లాలా బాలాబక్షు గారు పెయిపనులనుగూర్చి నోకిత్త కుండునట్లు చేయుటకై ప్రయత్నము యమింతబడెను.

ఇంక హోండిసాఫ్ట్ మెంటును చూతుము. ఆశాఖను నిర్వహించుటకు ఎంతమాత్రము తగని కన్వార్ దలశింగుకు ఉద్యోగమీయబడెను. దీని రహస్యమేమో గమనింపుడు. కన్వార్ దలసింగ్ రాజకుటుంబమునకు చేరినవాడు ఇతడొక ప్పుడు రాజకీయ రాజ్యము తనకు రావలెనని యుండునని వాదించినవారిలో నొకడు. అప్పుడు లాలా బాలాబక్షు సన్ని నయుక్తి చే ప్రస్తుతము ప్రభువుగా నున్న వారికి రాజ్యము లభిం చెను. అందువలన కన్వార్ దళసింగు గారికి విరోధము. ఈ విరోధమునకు గురికాకుండుటకై బాలాబక్షు గారు వారికిఉద్యో గమిచ్చి వారినోరు కట్టివేసిరి.

దక్షిణదేశ సంస్థానముల ప్రాతికూల్యము

ఇండియా ప్రభుత్వము వారు ఇండియా దేశములో పం డింపబడు రబ్బరుపంటను తగ్గించుటకై గావించుకొనబడిన ఒక ఒడంబడికకు సంతకము నిచ్చినవారుగానున్నారు. వారికి దక్షిణదేశములోనుండు సంస్థానములు నదరు ఒడంబడికకు సంతకములను పెట్టజాలమని మొండిపట్టు పట్టుచున్నవి. ఆ ఒడంబడిక దక్షిణదేశము విషయములో చాలా కఠినముగా నున్నదని వారి ఆక్షేపణయై యున్నది.

ధ్రాంగధ్ర సంస్థానోద్యోగుల జీతములు బాకీగావుండుట

ధ్రాంగధ్ర సంస్థానములో సంస్థానోద్యోగుల జీతము లు పెద్దపెద్ద మొత్తములు బాకీబడియున్నది. పెన్షను దారులకు పెన్షనులుకూడ ఎప్పటివప్పుడు ముట్టక పెదబా కీలైనవి. మొన్న మే నెల ౨౯ వ తేది ౩౦ వ తేదీలస మధ్య ధ్రాంగధ్ర రాజకుమారికల వివాహమయ్యెను. ఆవివా హ సందర్భమున బలాత్కారముగా కొందరు కూలివాండ్రను పనిచేయించబడిరి. కాని వారికూలీలు వారికింకను ముట్టలే దు. యీ బాకీలన్నిటిని తీర్పవేయుటకై మహారాజాగారు [illegible] ధ్రాంగధ్ర ప్రజామహాసభ [illegible] తీర్మానము చేయుటకు యోచించి [illegible] ప్రతినిధులు [illegible] కాని [illegible]

కపూర్తలపోలీసులకు ఎక్కువ అధికారములు

కపూర్తల సంస్థానమున ప్రకృతముపరిస్థితులలో [illegible] సంస్థాన అధికారులకు [illegible] ప్రభుత్వమువారు శ్రీ [illegible] చేసి రక్షణయొసగుచున్నారు. తమ అధికారము [illegible] ముగా చెలాయింపవలెనని [illegible] బెదరగొట్టుటకు మిలిటరీ వారి [illegible] మెజిస్ట్రేటులకు అధికారముగలదు. [illegible] అధికారముగలదు. [illegible] పట్టణములలో [illegible] ఎక్కువ తుపాకులు ప్రేల్చగూడదు. [illegible] ఒకటి రెండుసార్లు [illegible] ముందుగా ఒకటిరెండు తుపాకులు ప్రేల్చవలెను. వాటితో ప్రయోజనము లేనప్పుడు మరికొన్ని ప్రేల్చవచ్చును.

కొచ్చినులో శిస్తుతగ్గించుట

కొచ్చిను, మే ౨౩:—

కొచ్చిను ప్రభుత్వము వారు బ్రిటిషు మలబారునం దున్న తమభూముల రయితులు బాకీయున్న శిస్తులందునూటి కి ౧౨.౫ చొప్పున తగ్గించినట్లు ప్రకటించిరి. ఇదివర కు ఒసంగిన మాఫీ చాలదని రయితులు విన్నవించియుండిరి.

గైరుముల్కీలు వచ్చుటకు షరతులు

భోపాలు సంస్థానములో నిషేధశాసనము

భోపాలు సంస్థానమునకు చెందనివారికి సంస్థానమున నివేశమును నిషేధించు చట్టమొకటి. వివరములను [illegible] పత్రిక ప్రచురించినది. — [illegible] చట్టము చేయవలెనని భోపాలు దర్బారు తలపోయుచుండిరి. ఈబిల్లు ననుసరించి సంస్థానమునకు వచ్చు పరదేశస్థులు తమరాకయొక్క వివరములనుగూర్చి ౨౪ గంటలలోగా అధికారులకు తెలుపవలెను. సంస్థానమునుండి అట్టివారిని వెడలిపొమ్మని పుత్తరువుచేయుటకు [illegible] సంస్థా నమునకు అధికారమియ్యబడును. [illegible] ఉల్లంఘించిన శిక్షింపవచ్చును. సంస్థానమున ప్రవేశించుటకు అనుమతించ [illegible] వారంటులేకయే సబ్ ఇన్స్పెక్టరు హోదాకు ఉద్యోగులందరు నిర్బంధింపవచ్చును.

వింతలు, విశేషములు

సూర్యునిలో [illegible] మైళ్ళ పొడుగు మచ్చ

సాన్‌ఫ్రాన్సిస్కో [illegible] నక్షత్ర పరిశోధకశాలవారికి సూర్యునిలో [illegible] మైళ్ళ పొడుగుగల మచ్చ కనబడెను. అది భూమికంటె [illegible] అది [illegible] తెలియుచున్నది

టాంగాలు సవారుల కొరకు నాటి తుపాకి

కలకత్తా, మే ౨౫:— బుర్రా బజారులో [illegible] ఒక ప్రాచీనకాలపు [illegible] దొరికెను [illegible] తుప్పుపట్టియున్నది. [illegible] ఊహింపబడెను

పిడుగుచే చెట్టు ఒకపక్క మాత్రము కాలుట

షోలాపూర్, మే ౨౦:— ఇచటికి ౧౦ మైళ్ళ దూరమునయున్న మిర్జ్ గ్రామమున పిడుగుపడి ఒక పెద్ద ఉమ్మెత్త చెట్టులో [illegible] పిడుగు చెట్టులోనుండి భూమిలోనికి [illegible] చెట్టు [illegible] రెండవ ప్రక్క పచ్చనిఆకులతో [illegible] నిలచియున్నది. [illegible] ప్రజలచటికి వెళ్ళి చూచుచున్నారు.

మనిషివంటి ముఖము, మేకపిల్ల

[illegible], మే ౨౨:— [illegible] నాలుగుపిల్లలు పుట్టెను. అందులో [illegible] మనిషిముఖమువంటి [illegible] పిల్లలను [illegible] చాలమంది వచ్చి చూచుచున్నారు.

బంగారు ఎగుమతి

ఈ వారమునందు యూరోపునకు అమెరికాకు రూ. [illegible] విలువగల బంగారము బొంబాయి రేవునుండి ఎగుమతి చేయబడినది.

బంగారు ప్రమాణము పోయినప్పటినుండి యీదేశము నుండి ఎగుమతియైన బంగారు విలువ రూ. [illegible]

౨౫ పాములు మింగిలము

[illegible] కొందరు బాలురు [illegible] నుండి [illegible] మింగిలి [illegible] వదలెను [illegible] పాములను [illegible] ౨౫ పాములు తూగినది.

దేశభాషలోనే విద్యగఱపుట

పంజాబు విశ్వవిద్యాలయ నిర్ణయము

[illegible] విశ్వవిద్యాలయము [illegible] నిర్ణయించినది.

ఇద్దరు క్రైస్తవుల అనుమానము

[illegible] హిందూమతము [illegible]

వాల క్రైస్తవుల [illegible] ఒక [illegible] యున్నట్లు కనుపట్టెడిని. [illegible]

[illegible] క్రైస్తవమతము [illegible] క్రైస్తవులలో చాలమంది [illegible] హిందువుల [illegible] ఎంత ఆశ్చర్యము!

క్రైస్తవ మతమునకును తెల్లవారికిని చాల దూరమని [illegible] ఇతరుని దైవమును [illegible] సంభావ్యము.

అమెరికా మిషనరీ హిందూమత స్వీకారము

మతమిచ్చిన పండితునకు శిక్ష

[illegible] పండిత [illegible] అమెరికా మిషనరీ [illegible] హిందూమత స్వీకార [illegible] ౫౦౦ [illegible] కేసు [illegible]

నాలుకముక్కలు లేనివానికి నాలుకముక్కలు సృష్టించుట

[illegible] నాలుకముక్కలు [illegible] వైద్యశాలలో [illegible] మాంసమును, చర్మమును [illegible] ౧౬ సంవత్సరముల [illegible] ౧౬ ఏండ్లు.

[illegible]

[illegible]

[illegible] ౩౦ ఏండ్లు. [illegible]

[illegible]

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంధములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమినారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కాల్లు కుబూలియ్యతులు 100 కి	3-0-0
ప్రాంసరీనోట్లు ,,	3-0-0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము (తూప్రా ... హైదరాబాదు (దక్కను)

REG. No. N. 45

Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.